ప్రపంచ సాహిత్యం-45

# PABLO NERUDA POEMS



# పాబ్లో నెరుడా కవిత్వం

Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్

ప్రపంచ సాహిత్యం - 45

ద్విభాషా కవిత్వం

**Bilingual Poetry**



# PABLO NERUDA POEMS

# పాబ్లో నెరుడా కవిత్వం

స్వేచ్ఛానువాదం


డాక్టర్ లంకా శివరామప్రసాద్

**Dr. Lanka Siva Rama Prasad**

# పాబ్లో నెరుడా కవిత్వం
## (Pablo Neruda Poems)

స్వేచ్ఛానువాదం

**Dr. Lanka Siva Rama Prasad**

✧✧✧——————————————✧✧✧

October 2018

All rights reserved

Copyright @ 2018
by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
**Prathima Institute of Medical Sciences**
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com

**www.kinige.com**

Price : ₹ **200   $ 4**

Cover Design & Post Script :
**Prakash Pula**

Printed at :
**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

***This book is presented to...***

# ప్రస్తావన

Ricardo Eliecer Neftali Reyes Basoalto (జులై 12, 1904 – సెప్టెంబర్ 23, 1973) – చిలీ దేశపు రాయబారి, రాజకీయ నాయకుడు. చెకొస్లొవేకియా కవి Jan Neruda పేరును తన పేరు Pablo Neruda గా న్యాయపరంగా మార్చుకున్నాడు. 1971లో నోబెల్ బహుమతి అందుకున్నాడు పాబ్లో నెరుడా.

పదేళ్ల వయసులో కవిత్వం వ్రాసిన నెరుడా, సర్రియలిజం, చరిత్ర సంఘటనలు, రాజకీయ ప్రణాళికలు, జీవిత చరిత్ర, ఉద్వేగభరితమైన ప్రేమ కవితలు వ్రాసినాడు. ఆకుపచ్చటి సిరాతో తన రచనలు చేసిన 'నెరుడా' – కోరికకు, ఆశకు చిహ్నంగా దానిని భావించినాడు.

కొలంబియన్ నవలా రచయిత Gabriel Garcia Marquez నెరుడాను 'The greatest poet of the 20th Century in any language' గా అభివర్ణించినాడు. Harold Blood 'నెరుడా'ను The western canon లో వివరించిన 26 రచయితలలో ఒకడిగా పేర్కొన్నాడు.

లక్షమంది ప్రజలముందు జులై 15, 1945 నాడు కమ్యూనిష్టు విప్లవ నాయకుడు Luis Carlos Prestes కు గౌరవ నివాళులర్పిస్తూ Pacaembu స్టేడియంలో, Sao Paulo, Brazil కవిత్వ పఠనం చేసినాడు. కమ్యూనిస్టు ప్రభుత్వ కాలంలో అనేకమార్లు రాయబారిగా పనిచేసిన 'నెరుడా' ప్రెసిడెంట్ Ganalez Videla పరిపాలనలో నిర్బంధానికి గురై తప్పించుకుని అర్జెంటినా చేరుకున్నాడు. Salvador Allende పరిపాలన కాలంలో సలహాదారుడిగా ఉన్నా, చిలీ అంతర్యుద్ధ కాలంలో August Pinochet ఆజ్ఞలతో ఓ డాక్టరు ఇంజక్షన్ ఇచ్చిన ఆరున్నర గంటల తరువాత 23 సెప్టెంబరు 1973 నాడు తన స్వగృహంలో కన్ను మూసినాడు.

వేలాదిమంది చిలియన్లు ప్రభుత్వ నిర్బంధాల్ని కర్ఫ్యూ ఆజ్ఞలను ధిక్కరించి అతడి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

అంతటి మహాకవి రచించిన యాభై కవితలతో వెలువడుతున్న ఈ పుస్తకాన్ని తెలుగు పాఠకలోకం సమాదరిస్తుందని విశ్వసిస్తూ...

**– డాక్టర్ లంకా శివరామప్రసాద్**



# పాబ్లో నెరుడా
## (Pablo Neruda 1904-1973)

చిలీ దేశంలోని పర్రాల్‌లో జన్మించిన పాబ్లో నెరుడా శాంటియాగోలో చదువుకున్నాడు. 1927 నుంచి 1945 వరకు రంగూన్‌లోని చిలియన్ కన్సల్‌లో పనిచేసినాడు. తరువాత జావా, బార్సిలోనాలో ఉద్యోగం చేస్తూ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కమ్యూనిష్టు పార్టీలో చేరినాడు. 1970-73 మధ్యకాలంలో చిలీ రాయబారిగా పారిస్‌లో ఉన్నాడు. అల్లెండి ప్రభుత్వం పతనమైన కొద్దికాలానికే కన్ను మూసినాడు.



# Pablo Neruda

Ricardo Eliécer Neftalí Reyes Basoalto (12 July 1904 – 23 September 1973), better known by his pen name and, later, legal name Pablo Neruda, was a Chilean poet-diplomat and politician. Neruda became known as a poet when he was 13 years old, and wrote in a variety of styles, including surrealist poems, historical epics, overtly political manifestos, a prose autobiography, and passionate love poems such as the ones in his collection *Twenty Love Poems and a Song of Despair* (1924). He won the Nobel Prize for Literature in 1971.

Neruda occupied many diplomatic positions in various countries during his lifetime and served a term as a Senator for the Chilean Communist Party. When President Gabriel González Videla outlawed communism in Chile in 1948, a warrant was issued for Neruda's arrest. Friends hid him for months in the basement of a house in the port city of Valparaíso; Neruda escaped through a mountain pass near Maihue Lake into Argentina. Years later, Neruda was a close advisor to Chile's socialist President Salvador Allende. When Neruda returned to Chile after his Nobel Prize acceptance speech, Allende invited him to read at the Estadio Nacional before 70,000 people.

Neruda was hospitalised with cancer at the time of the coup d'état led by Augusto Pinochet that overthrew Allende's government, but returned home after a few days when he suspected a doctor of injecting him with an unknown substance for the purpose of murdering him on Pinochet's orders. Neruda died in his house in Isla Negra on 23 September 1973, just hours after leaving the hospital. Although it was long reported that he died of heart failure, the Interior Ministry of the Chilean government issued a statement in 2015 acknowledging a Ministry document indicating the government's official position that "it was clearly possible and highly likely" that Neruda was killed as a result of "the intervention of third parties". Pinochet, backed by elements of the armed forces, denied permission for Neruda's funeral to be made a public event, but thousands of grieving Chileans disobeyed the curfew and crowded the streets.

## Pablo Neruda and India

In 1927, Neruda became the Chilean Counsel in Rangoon and spent next five years in the eastern countries that infused in him a concern for repressive colonialism in Indian Sub-continent; obviously as an ardent revolutionary, he stood with the Indian Freedom Movement and participated in A.I.C.C meeting in Kolkata {1928}. His next visit almost took twenty two years later, when he arrived in India in 1950, the condition was entirely changed since it was now an independent nation. (Atul Kumar Thakur).

His initiatives for peace-non-alignment was a fascinating interference for him besides he had great vision for close India-U.S.S.R ties for balancing the power equation in world politics. He often called a "Soldier of Peace" for his die-hard commitments for peace and ends of ideological monopoly-knowing his temptation, famous French Scientist Juliat Coori induced him for visiting India and meeting with Nehru for tracing the ground of peace movement during the high intensity of cold war. Scientist C.V. Raman, Vijaya Lakshami Pandit and received assurance for world peace movement. Further, he came to Delhi-had meeting with different groups-like of Writers, Philosophers, and Artists etc-that was the only solace for him in that visit. But his euphoria suddenly disappeared when he was called on dinner by the Ambassador of Chile, Juan Marin- he informed him about the apprehensive concern of Indian government regarding his activities. Despite such bad and scratchy experience during last visit to India, Neruda surprisingly voted for Nehru as a member of panel in "Lenin Peace Prize" only five years later…indeed he succeeded as a great visionary and well wisher of Indian causes by broadly ignoring the stodgy treatment of last visit. Nehru's treatments for Neruda were emerged from the internal feud between Indian state and Communist movement! (Atul Kumar Thakur)

## Pablo Neruda- the greatest poet.

Neruda is often considered the national poet of Chile, and his works have been popular and influential worldwide. The Colombian novelist Gabriel García Márquez once called him "the greatest poet of the 20th century in any language", and Harold Bloom included Neruda as one of the 26 writers central to the Western tradition in his book *The Western Canon*.

# CONTENT


1. Carnal Apple, Woman filled, Burning Moon ........................ 12
2. In the wave strike over unquiet stones................................ 14
3. March days return with their covert light ............................ 16
4. Perhaps not to be is to be without your being ..................... 18
5. A dog has died ........................................................................ 20
6. A Lemon ................................................................................. 24
7. A Song of Despair ................................................................. 28
8. Absence .................................................................................. 34
9. Always .................................................................................... 36
10. And because love battles ..................................................... 38
11. Bird ....................................................................................... 44
12. Brown and agile child ........................................................... 46
13. Canto XII from the heights of Macchu Picchu ..................... 48
14. Castro Alves from Brazil ....................................................... 52
15. Cat's dream ........................................................................... 56
16. Chant to Bolivar ................................................................... 60
17. Clenched Soul ....................................................................... 62
18. Death Alone ........................................................................... 64
19. Drunk as drunk ..................................................................... 68
20. Enigma with flower ............................................................... 70
21. Enigmas ................................................................................. 72
22. Entrances of the River .......................................................... 76
23. Fable of the Mermaid and the drunks ................................. 78
24. Finale ..................................................................................... 80
25. Feals interest me much ........................................................ 82
26. Poem (Twenty Poems of Love) ............................................. 84
27. From the Book of Quotations ............................................... 88
28. Gautama Christ ..................................................................... 90
29. Gentlemen alone ................................................................... 94
30. Here I love you ...................................................................... 98

# విషయసూచిక


1. ఏప్రిల్, స్త్రీ, జ్వలిస్తున్న చంద్రుడు .......................................... 13
2. నిశ్శబ్ద రహిత శిలలపై తరంగ తాడనం! .................................... 15
3. మార్చి దినాలు తిరిగి వస్తాయి, వాటి అవ్యక్త కాంతితో... ............... 17
4. బహుశా లేకపోవడమనేది, నీలో నీవు లేకపోవడం .......................... 19
5. ఒక కుక్క చచ్చిపోయింది! ........................................................ 21
6. ఒక నిమ్మపండు ..................................................................... 25
7. నిరాశా గీతం ........................................................................ 29
8. లేకపోవడం ........................................................................... 35
9. ఎల్లప్పుడూ ........................................................................... 37
10. ప్రేమ యుద్ధం చేస్తుంది కనుక... .............................................. 39
11. పక్షి ................................................................................... 45
12. గోధుమరంగు హుషారైన పిల్లవాడు ............................................ 47
13. మచ్చు పిచ్చు శిఖరాల నుంచి పన్నెండవ పాట ........................... 49
14. బ్రెజిల్ నుండి కాస్ట్రో ఆల్వెస్ ................................................... 53
15. మార్జాల స్వప్నం .................................................................... 57
16. బొలివర్‌కు మంత్రోచ్ఛాటన ...................................................... 61
17. బిగించిన ఆత్మ ...................................................................... 63
18. ఒంటరిగా మృత్యువు ............................................................. 65
19. తాగుబోతుగా తాగుబోతు ......................................................... 69
20. పొడుపుకథ పువ్వుతో ............................................................. 71
21. సమస్యలు ............................................................................ 73
22. నదీ ముఖద్వారాలు ................................................................. 77
23. జలకన్య-తాగుబోతుల కథ ....................................................... 79
24. అంత్యము ............................................................................ 81
25. జోరీగలపై నాకు ఆసక్తి ఎక్కువ ................................................ 83
26. కవిత (ఇరవై ప్రేమ కవితలు) .................................................. 85
27. సూక్తుల పుస్తకం నుంచి .......................................................... 89
28. గౌతమ క్రీస్తు ........................................................................ 91
29. మర్యాదస్తులకు మాత్రమే ......................................................... 95
30. ఇక్కడ నిన్ను నేను ప్రేమిస్తున్నాను ............................................ 99

31. I crave your mouth, Your voice, Your hair .......................... 102
32. I donot love you Except Because I love you .................... 104
33. I Explain a Few things ........................................................ 106
34. I like your calm, as if you were absent ............................... 112
35. I remember you as you were ............................................ 114
36. If you forget me ................................................................ 116
37. In my sky at twilight ........................................................... 120
38. In You the Earth ................................................................ 122
39. It is good to feel you are close to me .................................. 124
40. La Reina - The queen .......................................................... 126
41. Leaning into the Afternoons ................................................ 128
42. Leave me a place underground ........................................... 130
43. Lost in the Forest ................................................................ 132
44. Love ................................................................................... 134
45. Love, we are going Home now ........................................... 136
46. Lovely one .......................................................................... 138
47. Luminous mind, Bright Devil ............................................... 144
48. LXXXIV From : Cien Sonetos de amor ............................... 146
49. Magellanic Penguin ............................................................ 148
50. Poetry ................................................................................. 152

31. నేను తపిస్తాను నీ నోరు, నీ గొంతు, నీ శిరోజాలకై .................. 103
32. నిన్ను నేను ప్రేమించడం లేదు ఎందుకంటే నిన్ను ప్రేమిస్తున్నాను ... 105
33. నేను వివరిస్తాను కొన్ని విషయాలను ...................................... 107
34. నీవు లేనట్లు ఉండే నీ ప్రశాంతతను ఇష్టపడతాను నేను.............. 113
35. నీవు అప్పుడున్నది నాకు ఇప్పుడు జ్ఞాపకం ............................ 115
36. నీవు నన్ను మరచిపోతే ......................................................... 117
37. సంధ్యా సమయాన నా ఆకాశంలో ............................................. 121
38. నీలో ఈ నేల ........................................................................ 123
39. నీవు నాకు దగ్గర అనుకోవడం ఎంతో చక్కగా ఉంటుంది............ 125
40. మహరాణి .............................................................................. 127
41. మధ్యాహ్నాలలోకి ఆనుకుని ..................................................... 129
42. భూగర్భాన నాకు వదిలిపెట్టు కొంత స్థలాన్ని.......................... 131
43. అడవిలో దారి తప్పడం ......................................................... 133
44. ప్రేమ ..................................................................................... 135
45. ప్రేమా, మనం ఇంటికి వెళ్దామిప్పుడు ....................................... 137
46. అందమైన దానా!.................................................................... 139
47. ప్రకాశించే మనసు, తెలివైన డెవిల్ ........................................ 145
48. మరొక్కసారి, నా ప్రేమా ......................................................... 147
49. మగెల్లానిక్ పెంగ్విన్.............................................................. 149
50. కవిత్వం ............................................................................... 153

## Carnal Apple, Woman Filled, Burning Moon,’

Carnal apple, Woman filled, burning moon,
dark smell of seaweed, crush of mud and light,
what secret knowledge is clasped between your pillars?
What primal night does Man touch with his senses?
Ay, Love is a journey through waters and stars,
through suffocating air, sharp tempests of grain:
Love is a war of lightning,
and two bodies ruined by a single sweetness.
Kiss by kiss I cover your tiny infinity,
your margins, your rivers, your diminutive villages,
and a genital fire, transformed by delight,
slips through the narrow channels of blood
to precipitate a nocturnal carnation,
to be, and be nothing but light in the dark.

✧✧✧✧✧

# 1. ఏపిల్, స్త్రీ, జ్వలిస్తున్న చంద్రుడు

ఏపిల్ దైహికవాంఛ, నిండైన స్త్రీ, జ్వలిస్తున్న చంద్రుడు,
సముద్రపు నాచు గాఢ పరిమళం, బురద, కాంతి ఆకర్షణ.
నీ స్తంభాల మధ్య గట్టిగా పట్టుకోబడిన రహస్య జ్ఞానమేమిటి?
తన ఇంద్రియాలతో మనిషి స్పృశించినదే ముఖ్యరాత్రి?
ఏయ్! జలాలు, నక్షత్రాల మధ్య ప్రయాణమే ప్రేమ,
ఊపిరాడని గాలి, రేణువుల పదునైన తుఫానులు;
మెరుపు యుద్ధమే ప్రేమ!
ఒక తియ్యదనం చేతిలో రెండు దేహాలు ధ్వంసం కావడం.
ముద్దు తర్వాత ముద్దుతో నీ అల్ప అనంతాన్ని కప్పివేస్తాను,
నీ అంచులు, నీ నదులు, నీ అత్యల్ప గ్రామాలు,
జననాంగపు అగ్నిజ్వాల, ఆనందంతో రూపుమారి,
సన్నని రక్తనాళాల కాలువల గుండా జారిపోవడం
నిశాపుష్ప వర్షపాతం,
ఉండీ, లేనట్లుండే, చీకటిలో వెలుగు కిరణం.

✧✧✧✧✧

# In The Wave-Strike Over Unquiet Stones’

In the wave-strike over unquiet stones
the brightness bursts and bears the rose
and the ring of water contracts to a cluster
to one drop of azure brine that falls.
O magnolia radiance breaking in spume,
magnetic voyager whose death flowers
and returns, eternal, to being and nothingness:
shattered brine, dazzling leap of the ocean.
Merged, you and I, my love, seal the silence
while the sea destroys its continual forms,
collapses its turrets of wildness and whiteness,
because in the weft of those unseen garments
of headlong water, and perpetual sand,
we bear the sole, relentless tenderness.

✧✧✧✧✧

# 2. నిశ్శబ్ద రహిత శిలలపై తరంగ తాడనం!

నిశ్శబ్దరహిత శిలలపై తరంగాల దాడి,
ప్రకాశ విస్ఫోటనం నుంచి వికసించిన గులాబి,
నీటి వలయం సంకోచించి గుంపుగా మారి,
ఒక్క బిందువుగా అజుర్ నీలి ఉప్పునీరై జారిపడ్తుంది.
ఓ మాగ్నొలియా! నీ వెలుగు సముద్రపు నురగ కాగా,
లోహపు ఆకర్షణ యాత్రికుడి మృత్యువు పుష్పించి,
మరల తిరిగి వస్తుంది, శాశ్వతంగా, జీవిగా, శూన్యతగా.
చెల్లాచెదురైన ఉప్పునీళ్లు, సముద్రపు మెరుపుగంతులు
విలీనమై, నీవూ నేను, నా ప్రేమ, నిశ్శబ్దాన్ని మూసివేస్తుంది.
ఈలోగా సముద్రం ధ్వంసం చేస్తుంది దాని నిరంతర రూపాల్ని.
దాని విశృంఖల ఫిరంగి రంధ్రాలను మూసివేస్తుంది, తెల్లదనంతో సహా.
ఎందుకంటే కనిపించని తలలోతు నీరు
శాశ్వతమైన ఇసుక వస్త్రాల అడ్డపోగులలో
మనం భరిస్తాము ఒక ఒంటరి విశ్రాంతిలేని సున్నితత్వాన్ని.

✧✧✧✧✧

# March Days Return With Their Covert Light

March days return with their covert light,
and huge fish swim through the sky,
vague earthly vapours progress in secret,
things slip to silence one by one.
Through fortuity, at this crisis of errant skies,
you reunite the lives of the sea to that of fire,
grey lurchings of the ship of winter
to the form that love carved in the guitar.
O love, O rose soaked by mermaids and spume,
dancing flame that climbs the invisible stairway,
to waken the blood in insomnia's labyrinth,
so that the waves can complete themselves in the sky,
the sea forget its cargoes and rages,
and the world fall into darkness's nets.

✧✧✧✧✧

# 3. మార్చి దినాలు తిరిగి వస్తాయి, వాటి అవ్యక్త కాంతితో...

మార్చి దినాలు మరలివస్తాయి వాటి అవ్యక్త కాంతితో,
పెద్దపెద్ద చేపలు నింగిలో ఈదుతాయి.
అస్పష్టమైన నేల ఆవిర్లు రహస్యంగా ముందుకుపోతాయి.
ఒకదాని తరువాత ఒకటి విషయాలు నిశ్శబ్దంలోకి జారుకుంటాయి.
ఏదో దుర్ఘటన ద్వారా, తప్పు చేసిన ఆకాశాల సంక్లిష్ట తరుణం వద్ద
నీవు పునర్విలీనం చేస్తావు సముద్రపు జీవితాల్ని, అగ్ని జీవితాలతో.
శీతాకాలపు ఓడ నీడ ఊగిసలాటలు,
గిటార్‌లో చెక్కిన ప్రేమరూపానికి
ఓ ప్రేమా! జలకన్యలు, సముద్రపు నురగ తడిపిన గులాబి పుష్పమా!
అగుపడని మెట్లు ఎక్కుతున్న నర్తించే జ్వాలారూపమా!
నిద్రలేని నేలమాళిగల్లోని రక్తాన్ని మేలుకొలుపుతున్నావా?
అలా తరంగాలు నింగికెగిసి తమను పరిపూర్ణం చేసుకుంటాయి.
సముద్రం తన ఓడ సరకుల్ని మరచిపోయి రెచ్చిపోతుంది,
ప్రపంచం చీకటి వలలో పడిపోతుంది.

✧✧✧✧✧

# Perhaps Not To Be Is To Be Without Your Being

Perhaps not to be is to be without your being,
without your going, that cuts noon light
like a blue flower, without your passing
later through fog and stones,
without the torch you lift in your hand
that others may not see as golden,
that perhaps no one believed blossomed
the glowing origin of the rose,
without, in the end, your being, your coming
suddenly, inspiringly, to know my life,
blaze of the rose-tree, wheat of the breeze:
and it follows that I am, because you are:
it follows from 'you are', that I am, and we:
and, because of love, you will, I will,
We will, come to be.

✧✧✧✧✧

# 4. బహుశా లేకపోవడమనేది,
# నీలో నీవు లేకపోవడం

బహుశా, లేకపోవడమనేది, నీలో నీవు లేకపోవడం.
నీవు లేకుండా వెళ్లడం, అది మధ్యాహ్నపు ఎండను
కత్తిరిస్తుంది నీలిపుష్పంలా, నీవు వెళ్లకపోవడం, అటుగా
పొగమంచు, రాళ్లగుండా, ఆ తరువాత,
పైకెత్తిన నీ చేతిలో కాగడా లేకుండా,
అది బంగారమని ఇతరులు అనుకోకపోవడం,
బహుశా, ఎవరూ అనుకోకపోవడం అది పుష్పించిందని,
గులాబి పాదులోని మెరుపు కాంతి,
లేకుండా, చివరకు, నీవనేది, నీవు కావడమనేది,
అకస్మాత్తుగా, ఉత్తేజింపబడి, నా జీవితాన్ని తెలుసుకుని,
గులాబి చెట్టు జ్వలనం, పిల్లగాలి గోధుమరూపం,
అది నిన్ను అనుసరిస్తుంది, నీవున్నావు నుంచి నేనున్నాను,
అక్కడ నుంచి మన వరకు; ప్రేమ వలన. నీవు, నేను
మనమందరం, రావల్సిందే!

✧✧✧✧✧

# A Dog Has Died

My dog has died.
I buried him in the garden
next to a rusted old machine.

Some day I'll join him right there,
but now he's gone with his shaggy coat,
his bad manners and his cold nose,
and I, the materialist, who never believed
in any promised heaven in the sky
for any human being,
I believe in a heaven I'll never enter.
Yes, I believe in a heaven for all dogdom
where my dog waits for my arrival
waving his fan-like tail in friendship.

Ai, I'll not speak of sadness here on earth,
of having lost a companion
who was never servile.
His friendship for me, like that of a porcupine
withholding its authority,
was the friendship of a star, aloof,
with no more intimacy than was called for,
with no exaggerations:
he never climbed all over my clothes
filling me full of his hair or his mange,
he never rubbed up against my knee
like other dogs obsessed with sex.

# 5. ఒక కుక్క చచ్చిపోయింది!

నా కుక్క చచ్చిపోయింది.
దానిని పాతిపెట్టాను తోటలో.
తుప్పుపట్టిన పాత మెషిన్ పక్కన.

ఏదో ఒకరోజున, నేనూ అక్కడ అతడిని చేరుకుంటాను.
అయితే అతడు వెళ్లిపోయాడిప్పుడు తన బొచ్చుకోటుతో సహా,
అతడి పాడు అలవాట్లు, చల్లటి ముక్కు,
నేను, భౌతికవాదిని, ఎప్పుడూ నమ్మలేదు,
వాగ్దానం చేయబడిన స్వరం ఆకాశంలో ఉందని;
ఏ మనిషికైనా సరే!
నేనెప్పటికీ వెళ్లలేని స్వర్గాన్ని నమ్ముతాను నేను.
అవును, నేను నమ్ముతాను శునకజాతికో స్వర్గముందని,
అక్కడ నాకుక్క నా కోసం ఎదురు చూస్తుంటుందని,
స్నేహంగా, విసనకర్ర లాంటి తోకను ఊపుతుందని.

ఏయ్, ఈ భూమిపై దుఃఖం గురించి మాట్లాడబోను.
ఓ సహచరుడిని కోల్పోయాను
ఎప్పుడూ విశ్వాస పాత్రంగా ఉండనివాడిని,
నాతో అతడి స్నేహం, ఓ ముళ్లపంది
తన అధికారాన్ని నిలిపివేయడం.
ఒంటరి నక్షత్రపు స్నేహం,
అవసరం కన్నా ఎక్కువ సాన్నిహిత్యాన్ని చూపించకపోవడం,
ఎటువంటి అతిశయోక్తులు లేకుండా,
అతడెప్పుడూ నా బట్టల మీదకెక్కలేదు
వాటి నిండా వెంద్రుకలు, గజ్జి నింపలేదు.
నా మోకాళ్లకు అతడి వొళ్లు రుద్దుకోలేదు
శృంగారపు పిచ్చెక్కిన చిత్తకార్తె కుక్కల్లా!

No, my dog used to gaze at me,
paying me the attention I need,
the attention required
to make a vain person like me understand
that, being a dog, he was wasting time,
but, with those eyes so much purer than mine,
he'd keep on gazing at me
with a look that reserved for me alone
all his sweet and shaggy life,
always near me, never troubling me,
and asking nothing.

Ai, how many times have I envied his tail
as we walked together on the shores of the sea
in the lonely winter of Isla Negra
where the wintering birds filled the sky
and my hairy dog was jumping about
full of the voltage of the sea's movement:
my wandering dog, sniffing away
with his golden tail held high,
face to face with the ocean's spray.

Joyful, joyful, joyful,
as only dogs know how to be happy
with only the autonomy
of their shameless spirit.

There are no good-byes for my dog who has died,
and we don't now and never did lie to each other.

So now he's gone and I buried him,
and that's all there is to it.

Translated, from the Spanish by **Alfred Yankauer**

లేదు, లేదు, నా కుక్క నావేపు తదేకంగా చూసేది.
నాక్కావాల్సిన ధ్యానాన్ని నాకిచ్చేది.
సరిపడినంత ధ్యానాన్ని
నాలాంటి వ్యర్థుడికి కూడా అర్థమయ్యేట్లు
అయితే, అతడు కుక్క కదా, అతడు కాలాన్ని వృథా చేసేవాడు,
కాని, అతడి కళ్లు నా కళ్లకన్నా స్వచ్ఛంగా ఉండేవి.
నావేపే తదేకంగా చూస్తూ ఉండేవి
నాకోసమే ప్రత్యేకించబడిన చూపు అది.
అతడి తియ్యని, బొచ్చుకుక్క జీవితం,
ఎప్పుడూ నా దగ్గరే, నాకే సమస్యా లేకుండా,
అంతేకాదు, నన్నెప్పుడూ ఏమీ అనేవాడు కాదు.

ఏయ్! ఎన్నిసార్లు అసూయపడ్డాను అతడి తోకను చూసి,
సముద్ర తీరాన అతడితో కలిసి నడుస్తూ,
నెగ్రా ద్వీపపు ఒంటరి శీతాకాలాల్లో
చలికాలపు పక్షులు ఆకాశాన్ని నిండా అలుముకున్నపుడు
నా బొచ్చుకుక్క తెగ గెంతుతూ,
సముద్రపు కదలికల్లాంటి అంతులేని ఉత్సాహంతో
నా సంచరించే కుక్క, ముక్కుతో నేలను వాసన చూస్తూ
తన బంగరు కుచ్చుతోకను పైకెత్తి,
సముద్రపు తుంపర్ల ముఖానికి తన ముఖాన్ని ఎదురుచేస్తూ-

ఆనందంగా, ఆనందంగా, ఆనందంగా!
కుక్కలకే తెలుసు హాయిగా ఉండడమంటే ఎలాగో!
లజ్జారహితమైన ఆత్మల
స్వయం ప్రతిపత్తితో,

చనిపోయిన నా కుక్కకు వీడ్కోలు చెప్పాల్సిన పనిలేదు.
మేమెన్నడూ ఒకరికొకరు అబద్ధాలు చెప్పుకోలేదు.
ఇప్పుడు అతడు వెళ్లిపోయాడు, నేనతడిని పాతిపెట్టాను.
అంతే, అక్కడున్నది అతడి గురించి.

✧✧✧✧✧

# A Lemon

Out of lemon flowers
loosed
on the moonlight, love's
lashed and insatiable
essences,
sodden with fragrance,
the lemon tree's yellow
emerges,
the lemons
move down
from the tree's planetarium

Delicate merchandise!
The harbors are big with itbazaars
for the light and the
barbarous gold.
We open
the halves
of a miracle,
and a clotting of acids
brims
into the starry
divisions:
creation's
original juices,
irreducible, changeless,
alive:
so the freshness lives on
in a lemon,
in the sweet-smelling house of the rind,
the proportions, arcane and acerb.

# 6. ఒక నిమ్మపండు

నిమ్మపూల మధ్య నుండి
వెన్నెలలో
విడివడి
ప్రేమతో తాడించబడిన
తృప్తినొందని జీవరసములు,
పరిమళాలతో తడిచి
నిమ్మచెట్టు పసుపు పచ్చన
వెలికి వస్తుంది.
వృక్ష ప్రపంచం నుంచి
నిమ్మపండ్లు
దిగువకు దిగివస్తాయి.

కోమలమైన వస్తు సంచయం.
రేవు పట్టణాల బజార్ల నిండా ఇవే!
తేలికై వెలుగునిచ్చేవి,
అనాగరిక స్వర్ణాన్ని తెచ్చేవి.

మనం తెరుస్తాం
అద్భుతపు అర్ధభాగాల్ని,
ఆమ్ల రసాలు ఘనీభవించి
అంచులు
నక్షత్రాల విభాగాలై;

సృష్టి సహజ రసాలు
తగ్గించలేనివి, మార్పు రానివి
సజీవమైనవి.
ఆ తాజాదనం సజీవంగా ఉంటుంది,
నిమ్మకాయలో
గింజల గృహ మధుర పరిమళాలలో

Cutting the lemon
the knife
leaves a little cathedral:
alcoves unguessed by the eye
that open acidulous glass
to the light; topazes
riding the droplets,
altars,
aromatic facades.

So, while the hand
holds the cut of the lemon,
half a world
on a trencher,
the gold of the universe
wells
to your touch:
a cup yellow
with miracles,
a breast and a nipple
perfuming the earth;
a flashing made fruitage,
the diminutive fire of a planet.

✧✧✧✧✧

విభాగాలు, రహస్యమైనవి, అంచుల వద్ద.
నిమ్మకాయలను కోస్తూ,
కత్తి
ఓ దేవాలయాన్ని వదిలిపెడ్తుంది
కంటికి కానరాని మూలల్లో

పుల్లటి గాజును కాంతికి
తెరుస్తుంది; పుష్యరాగాలు
నీటి బిందువులపై స్ప్రేరీ చేస్తుండగా,
పూజాగృహాలు,
పరిమళభరిత ముఖ భాగాలు.

అందుచేత,
చేతిలో సగం కోసిన నిమ్మపండు
ప్రపంచపు అర్ధభాగం
కందకం మీద.
విశ్వపు స్వర్ణం
నీ స్పర్శకు
పొంగిపోతుంది
అద్భుతాలతో కూడిన
ఓ పసుపుపచ్చని కప్పు

ఓ వక్షోజం
ఓ చనుమొన
భువిని పరిమళభరితం చేస్తూ,
ఓ మెరుపు ఫలాన్నిస్తుంది
ఓ గ్రహపు చిన్ని అగ్ని.

✧✧✧✧✧

## A Song Of Despair

The memory of you emerges from the night around me.
The river mingles its stubborn lament with the sea.

Deserted like the wharves at dawn.
It is the hour of departure, oh deserted one!

Cold flower heads are raining over my heart.
Oh pit of debris, fierce cave of the shipwrecked.

In you the wars and the flights accumulated.
From you the wings of the song birds rose.

You swallowed everything, like distance.
Like the sea, like time. In you everything sank!

It was the happy hour of assault and the kiss.
The hour of the spell that blazed like a lighthouse.

Pilot's dread, fury of blind driver,
turbulent drunkenness of love, in you everything sank!

In the childhood of mist my soul, winged and wounded.
Lost discoverer, in you everything sank!

You girdled sorrow, you clung to desire,
sadness stunned you, in you everything sank!

I made the wall of shadow draw back,
beyond desire and act, I walked on.

# 7. నిరాశా గీతం

నా చుట్టూ ఉన్న చీకటి నుంచి నీ జ్ఞాపకమొకటి ఆవిర్భవిస్తుంది.
నది తన మొండి విషాదగీతాన్ని సముద్రంలో కలుపుతుంది.

సంధ్యాకాలంలో విడిచిపెట్టబడిన మరుగుజ్జుల్లా
ఇది మనం విడిపోవాల్సిన సమయం, ఓ విడువబడిన దానా!

నా హృదయంపై శీతల పుష్పశిరాలు వానగా కురుస్తున్నవి,
ఓ చెత్తగుంటా, ధ్వంసమైన నావికుల పాలిటి భయంకర గుహా స్థావరమా!

నీలో యుద్ధాలు, పలాయనాలూ గుమికూడి ఉన్నాయి.
నీ నుంచే గాన పక్షుల రెక్కలు ఉద్భవిస్తాయి.

నీవన్నిటినీ స్వాహా చేస్తావు, దూరంలా,
సముద్రంలా, కాలంలా; నీలోనే మునుగుతారు అందరూ!

అది సంతోషపు ఘడియ దాడికీ, ముద్దుకూ,
దీప గృహంలా మెరిసిన మంత్రపు ఘడియ!

పైలట్‌కు భయం, అంధ వాహనచోదకుడి ఆగ్రహం.
తాగుబోతు ప్రేమ కల్లోలం, దానిలోనే మునుగుతారు అందరూ!

నా ఆత్మ బాల్యపు పొగమంచులో, రెక్కలై, గాయపడి
కనిపించకుండాపోయిన ద్రష్ట, నీలోనే మునుగుతారు అందరూ!

విచారపు వడ్డాణమా, కోరికను కరుచుకుని ఉన్నదానా!
దుఃఖం నిన్ను ఆశ్చర్యపరచింది, నీలోనే అన్నీ మునుగుతాయి.

నేను గోడ నీడను వెనక్కి లాగుతాను.
కోరికకు ఆవల శ్రమిస్తాను, నేను నడుచుకుంటూ వెళ్లిపోతాను.

Oh flesh, my own flesh, woman whom I loved and lost,
I summon you in the moist hour, I raise my song to you.

Like a jar you housed infinite tenderness.
and the infinite oblivion shattered you like a jar.

There was the black solitude of the islands,
and there, woman of love, your arms took me in.

There was thirst and hunger, and you were the fruit.
There were grief and ruins, and you were the miracle.

Ah woman, I do not know how you could contain me
in the earth of your soul, in the cross of your arms!

How terrible and brief my desire was to you!
How difficult and drunken, how tensed and avid.

Cemetery of kisses, there is still fire in your tombs,
still the fruited boughs burn, pecked at by birds.

Oh the bitten mouth, oh the kissed limbs,
oh the hungering teeth, oh the entwined bodies.

Oh the mad coupling of hope and force
in which we merged and despaired.

And the tenderness, light as water and as flour.
And the word scarcely begun on the lips.

This was my destiny and in it was my voyage of my longing,
and in it my longing fell, in you everything sank!

ఓ నా దేహ మాంసమా, ఓ యువతీ నిన్ను ప్రేమించాను, పోగొట్టుకున్నాను
తడి ఘడియలో నీకు కబురంపాను, నీకోసం పాట పాడాను.

ఓ జాడీలా నీవు అనంత కోమలత్వాన్ని దాచుకున్నావు
ఆ అనంత విస్మరణ స్థితి నిన్ను జాడీలా ముక్కలు చేసింది,

దీవులలో నల్లటి ఒంటరితనం ఉన్నది
అక్కడ, ఓ ప్రేమికురాలా, నీ చేతులు నన్ను చుట్టుకున్నవి.

అక్కడ ఆకలి, దాహం ఉన్నాయి. నీవు మధుర ఫలానివి.
అక్కడ దుఃఖం, శిధిలాలు ఉన్నాయి, నీవొక అద్భుతానివి.

ఓ యువతీ, నాకు తెలీదు, నీవు నన్నెట్లా ఉంచుకోగలుగుతావో.
నీ ఆత్మ నేలలో, నీ చేతుల శిలువలో!

ఎంత స్వల్పము, ఎంత భయంకరం నీపై నా కోరిక,
ఎంత కష్టం, ఎంత తాగుబోతుతనం, ఎంత ఉద్విగ్నత, ఎంత ఉత్సుకత!

ముద్దుల స్మశానమా, నీ సమాధుల్లో ఇంకా అగ్ని ఉన్నది,
ఫలించిన కొమ్మలింకా కాలుతూనే ఉన్నాయి, పక్షులచే పొడవబడి.

ఓ కొరకబడిన వదన గుహరమా!ఓ చుంబించబడిన హస్త యుగళమా!
ఓ ఆకలిగొన్న పలువరుసా! ఓ మెలికలు పడిన దేహ ద్వయమా!

ఆశ, బలవంతాల ఉన్మత్తపు కలయికలో
మనమిద్దరం కలిసాం నిరాశలో మునిగాం.

ఆ కోమలత్వం, నీటిలా, పిండిలా తేలికైనది
పదాలు పెదవులపై మొదలే కాలేదు.

అది నా గమ్యం, నా నిరీక్షణా ప్రయాణం.
దానిలో నా నిరీక్షణ పతనమైంది. నీలోనే అన్నీ మునిగిపోయాయి.

Oh pit of debris, everything fell into you,
what sorrow did you not express, in what sorrow are
you not drowned!

From billow to billow you still called and sang.
Standing like a sailor in the prow of a vessel.

You still flowered in songs, you still brike the currents.
Oh pit of debris, open and bitter well.

Pale blind diver, luckless slinger,
lost discoverer, in you everything sank!

It is the hour of departure, the hard cold hour
which the night fastens to all the timetables.

The rustling belt of the sea girdles the shore.
Cold stars heave up, black birds migrate.

Deserted like the wharves at dawn.
Only tremulous shadow twists in my hands.

Oh farther than everything. Oh farther than everything.

It is the hour of departure. Oh abandoned one!

✧✧✧✧✧

ఓ చెత్తగుంటా! ప్రతిదీ నీలోనే పడిపోయింది.
ఏ దుఃఖమూ నీవు వెలిబుచ్చలేదు, ఏ దుఃఖంలోనూ నీవు మునగలేదు!

అల నుంచి అలకు పోతూనే గానం చేసావు నీవు,
నావికుడిలా నావ ముందు నిలబడినావు.

పాటలలోనే ఇంకా పుష్పించినావు, ఇంకా అరలను విరగ్గొడ్తూనే ఉన్నావు
ఓ చెత్తగుంటా! నోరుమూయని బావివి, చేదువి!

పాలిపోయిన అంధ ఈతగాడా, అదృష్టం కలిసిరాని వడిసెల తిప్పేవాడా!
కనబడకుండాపోయిన ద్రష్టా, నీలోనే అన్నీ మునుగుతాయి.

ఇది నిష్క్రమణ ఘడియ, అతిశీతల సమయం.
రాత్రి అన్ని కాలపట్టికలకు కరుచుకుని ఉంటుంది.

గలగలలాడే సముద్రపు వడ్డాణం తీరాన్ని పరచుకుంటుంది.
శీతల నక్షత్రాలు పైకెగుస్తాయి, నల్లపిట్టలు (కోయిలలు) వలసపోతాయి.

సంధ్యాసమయంలో ఒంటరిగా వదిలివేయబడిన రేవులా,
వణుకుతున్న నీడ నా చేతుల్ని మెలితిప్పుతుంది.

ఓ అన్నిటికన్నా అతిదూరమా, ఓ అన్నిటికన్నా అతిదూరమా!

ఇది నిష్క్రమణ సమయం, ఓ వదిలివేయబడిన దానా!

✧✧✧✧✧

# Absence

I have scarcely left you
When you go in me, crystalline,
Or trembling,
Or uneasy, wounded by me
Or overwhelmed with love, as
when your eyes
Close upon the gift of life
That without cease I give you.

My love,
We have found each other
Thirsty and we have
Drunk up all the water and the
Blood,
We found each other
Hungry
And we bit each other
As fire bites,
Leaving wounds in us.

But wait for me,
Keep for me your sweetness.
I will give you too
A rose.

✧✧✧✧✧

## 8. లేకపోవడం

నేను నిన్ను వదిలి వెళ్లక మునుపే
నీవు నాలోకి వెళ్లిపోయావు, క్రిస్టలినీ!
వణుకుతూ లేదా
ఇబ్బందిగా, నా వలన గాయపడి,
లేదా ప్రేమతో మాయచేయబడి,
ఎప్పుడైతే నీ కళ్లు
జీవన కానుకపై మూసుకున్నాయో,
నేనది నీకు నిరంతరాయంగా ఇవ్వగలవాడను.

నా ప్రేమా!
మనం ఒకరినొకరు కనుగొన్నాం,
దాహంగా ఉండి
తాగినాము నీటినీ,
రక్తాన్నీ!
మనం ఒకరినొకరు కనుగొన్నాం,
ఆకలినీ!
ఒకరినొకరు కొరుక్కు తిన్నాం.
అగ్ని కొరికినట్లు
గాయాలను మనకు మిగుల్చుకున్నాం.

నాకోసం వేచిచూడు.
నీ మాధుర్యాన్ని నాకోసం దాచి ఉంచు.
నేను కూడా నీకిస్తాను
ఈ గులాబీని.

✧✧✧✧✧

## Always

I am not jealous
of what came before me.

Come with a man
on your shoulders,
come with a hundred men in your hair,
come with a thousand men between your breasts
and your feet,
come like a river
full of drowned men
which flows down to the wild sea,
to the eternal surf, to Time!

Bring them all
to where I am waiting for you;
we shall always be alone,
we shall always be you and I
alone on earth,
to start our life!

✧✧✧✧✧

## 9. ఎల్లప్పుడూ

నాకు అసూయ లేదు,
నాకన్నా ముందు వచ్చిన వాటిపై.

నీ భుజాలపై
ఓ మనిషిని మోసుకుని రా,
నీ శిరోజాలలో వందమందిని తీసుకునిరా,
నీ రొమ్ముల, పాదాల మధ్య వేలాది మందిని తీసుకుని రా!
రా ఓ నదిలా,
నిండా మునిగిన వాళ్లతో
విలయ సముద్రంలోకి ప్రవహించే నదిగా,
శాశ్వత నురగలోకి, కాలంలోకి.

వాళ్లందరినీ తీసుకురా!
నేను నీకోసం ఎదురుచూస్తున్న చోటుకు,
మనం ఎల్లప్పుడూ ఒంటరిగానే ఉందాం.
మనం ఎల్లప్పుడూ నీవూ నేనూ
ఈ నేలపై ఒంటరిగా
మన జీవితాన్ని ప్రారంభించేందుకు.

✧✧✧✧✧

## And Because Love Battles

And because love battles
not only in its burning agricultures
but also in the mouth of men and women,
I will finish off by taking the path away
to those who between my chest and your fragrance
want to interpose their obscure plant.

About me, nothing worse
they will tell you, my love,
than what I told you.

I lived in the prairies
before I got to know you
and I did not wait love but I was
laying in wait for and I jumped on the rose.

What more can they tell you?
I am neither good nor bad but a man,
and they will then associate the danger
of my life, which you know
and which with your passion you shared.

And good, this danger
is danger of love, of complete love
for all life,
for all lives,
and if this love brings us
the death and the prisons,
I am sure that your big eyes,

# 10. ప్రేమ యుద్ధం చేస్తుంది కనుక...

ఎందుకంటే, ప్రేమయుద్ధం చేస్తుంది గనుక
జ్వలించే వ్యవసాయాల్లోనే గాక,
స్త్రీ పురుషుల నోళ్లలో కూడా
దారిని దూరంగా తీసుకువెళ్లి నేను ముగిస్తాను.
నా రొమ్ముకు, నీ పరిమళానికి మధ్య ఉన్నవారి కోసం,
వారి నిగూఢ వృక్షాన్ని మధ్యలో ఉంచడానికి.

నా గురించి, దీనికన్నా నీచమైనది
వాళ్లు నీకు చెబుతారు, ఓ ప్రేమా,
నేను నీకు చెప్పిన దానికన్నా ఎక్కువగా,

నేను నివసించాను విశాల మైదానాలలో,
నీ గురించి తెలిసే ముందుగానే,
నేను ప్రేమకై వేచి చూడలేదు.
అవకాశం రాగానే గులాబీపైకి దుమికాను.

ఇంతకంటే వాళ్లేం చెబుతారు నీకు?
నేను మంచీ, చెడూ కాని మనిషిని.
అప్పుడు వాళ్లు అంటగడతారు నీ జీవిత ప్రమాదాన్ని,
అది నీకు తెలిసిందే,
ఎంతో ఉద్వేగంతో నీవు పంచుకున్నది.

మంచిది. ఈ ప్రమాదం
ప్రమాదమే, సంపూర్ణ ప్రేమ
జీవితాంతం
అన్ని జీవితాలకూ
ఈ ప్రేమగనుక తెచ్చేట్లయితే మనకు...
మృత్యువును, ఖైదును...

as when I kiss them,
will then close with pride,
into double pride, love,
with your pride and my pride.

But to my ears they will come before
to wear down the tour
of the sweet and hard love which binds us,
and they will say: “The one
you love,
is not a woman for you,
Why do you love her? I think
you could find one more beautiful,
more serious, more deep,
more other, you understand me, look how she’s light,
and what a head she has,
and look at how she dresses,
and etcetera and etcetera”.

And I in these lines say:
Like this I want you, love,
love, Like this I love you,
as you dress
and how your hair lifts up
and how your mouth smiles,
light as the water
of the spring upon the pure stones,
Like this I love you, beloved.

To bread I do not ask to teach me
but only not to lack during every day of life.

నాకు తెలుసు నీ విశాల నయనాలు
నేను ముద్దాడినప్పుడు,
గర్వంతో మూసుకుంటాయి,
రెండింతలు గర్వంతో, ప్రేమతో
నీ నా గర్వాలు కలిసి.

కాని, నా చెవులకు, అవి అలిసిపోకముందే చేరుకుంటాయి
మన తీయని, గట్టి ప్రేమ ప్రయాణంలో
మనల్ని కలిపే చోటుకు వచ్చి అంటాయి–
–'నీవు ప్రేమించే వ్యక్తి
నీకు తగిన యువతి కాదు
ఎందుకు ప్రేమిస్తావు ఆమెను?
అంతకంటే అందమైన స్త్రీ దొరుకుతుంది నీకు.
మరింత నమ్మకమైనది, గాఢమైనది,
ఇంకా గొప్పది, అర్థం చేసుకోనన్ను, చూడు
ఆమె ఎంత తేలికో, ఎటువంటి తల ఆమెకున్నదో,
ఎలా సింగారించుకున్నదో,
ఇంకా, ఇంకా, ఇంకా...”–

నేను ఈ గీతలలో చెబుతాను
నాకిలా కావాలి, ఓ ప్రేమా
ప్రేమా, నాకిలా కావాలి నీవు
నీ దుస్తులు,
నీ శిరోజాలంకరణ,
నీ చిరునవ్వు
నీటిలా తేలికైనది
జలధార నుంచి, చక్కని గులకరాళ్లపై పడుతున్నది,
ఇలా, నిన్ను నేను ప్రేమిస్తున్నాను, ప్రియతమా!

తినే రొట్టెను నాకు పాఠం చెప్పమనలేదు,
దైనందిన జీవితంలో లేకుండా ఉండవద్దన్నాను.

I don’t know anything about light, from where
it comes nor where it goes,
I only want the light to light up,
I do not ask to the night
explanations,
I wait for it and it envelops me,
And so you, bread and light
And shadow are.

You came to my life
with what you were bringing,
made
of light and bread and shadow I expected you,
and Like this I need you,
Like this I love you,
and to those who want to hear tomorrow
that which I will not tell them, let them read it here,
and let them back off today because it is early
for these arguments.

Tomorrow we will only give them
a leaf of the tree of our love, a leaf
which will fall on the earth
like if it had been made by our lips
like a kiss which falls
from our invincible heights
to show the fire and the tenderness
of a true love.

✧✧✧✧✧

వెలుగు గురించి నాకు తెలీదు,
ఎటునుంచి వస్తుందో, ఎటునుంచి పోతుందో,
నేను కోరుకునేదల్లా వెలుగు ఇంకొకదాన్ని వెలిగించాలని,
నేను అడగబోను
రాత్రిని సంజాయిషీలను,
నేను వేచి వుంటాను, అది
నన్ను తనలో కలుపుకుంటుంది.
నీవు కూడా, రొట్టె, వెలుగు
నీడ కూడా!

నీవు నా జీవితంలోకి ప్రవేశించావు
నీవు తెస్తున్న వాటితో,
వెలుగు, రొట్టె, నీడతో చేయబడిన వాటిని నేను అభిలషించాను
ఈ రకంగా నేను కోరుకున్నాను.
ఈ విధంగా నిన్ను ప్రేమిస్తాను.
రేపు వినాలనుకుంటున్న వాళ్లకు.
వారికి నేను చెప్పబోను, వారిని కూడ చదవనివ్వండి.
కావాలంటే వెనక్కి పోనివ్వండి ఈ రోజు, ఎందుకంటే
వాగ్యుద్ధాలకు ఇంకా చాలా సమయమున్నది.

రేపు వాళ్లకిద్దాం
మన ప్రేమవృక్షపు ఒక ఆకును,
నేలపై పడే ఒక పత్రాన్ని,
మన పెదాలతో చేయబడిన దానిని,
ఒక ముద్దు, జయించలేని ఎత్తుల నుంచి పడిన దానిని,
అగ్నిని చూపించేది, నిజమైన ప్రేమ
కోమలత్వాన్ని చూపించే దానిని.

✧✧✧✧✧

# Bird

It was passed from one bird to another,
the whole gift of the day.
The day went from flute to flute,
went dressed in vegetation,
in flights which opened a tunnel
through the wind would pass
to where birds were breaking open
the dense blue air -
and there, night came in.
When I returned from so many journeys,
I stayed suspended and green
between sun and geography -
I saw how wings worked,
how perfumes are transmitted
by feathery telegraph,
and from above I saw the path,
the springs and the roof tiles,
the fishermen at their trades,
the trousers of the foam;
I saw it all from my green sky.
I had no more alphabet
than the swallows in their courses,
the tiny, shining water
of the small bird on fire
which dances out of the pollen.
Pablo Neruda

✧✧✧✧✧

## 11. పక్షి

ఇది ఒక పక్షి నుంచి మరొక పక్షికి చేరవేయబడింది
పగటి బహుమతి మొత్తం.
వేణువు నుంచి వేణువుకు పగలు పరివ్యాప్తమయ్యింది.
ఆకుపచ్చదనాన్ని ధరించింది
వాటి నింగి ప్రయాణాలు
గాలిలో సొరంగాలు నిర్మించాయి
ఎక్కడైతే పక్షులు చిక్కటి నీలిగాలిని పగలగొట్టి తెరుస్తాయో,
అక్కడకు, రాత్రి రానే వచ్చింది.

ఎన్నో ప్రయాణాల నుంచి నేను వచ్చాక
నేను వేలాడుతున్నాను
సూర్యుడికి భూగోళానికీ మధ్యన,
నేను చూసాను రెక్కలెలా పనిచేస్తాయో,
ఎలా పరిమళాలు వ్యాపిస్తాయో
సుతిమెత్తని ఈకల టెలిగ్రాఫులద్వారా,
పైనుంచి నేను చూసాను దారిని,
జలధారలను, పైకప్పులపై ఉన్న పెంకులను,
జాలర్లను, వారి వృత్తులను,
నురగ అంగీలను,
వీటన్నిటినీ చూసాను నా ఆకుపచ్చ ఆకాశం నుంచి,
నా దగ్గర ఇప్పుడు అక్షరమాల లేదు
స్వాలో పక్షుల దగ్గర ఉన్నంత కూడా,
చిన్ని, మెరిసే నీటి బిందువులు
అగ్నిపై ఎగిరే చిన్ని పక్షులు
పుప్పొడి నుంచి ఎగిరి పడ్తుంటాయి.

✧✧✧✧✧

## Brown And Agile Child

Brown and agile child, the sun which forms the fruit
And ripens the grain and twists the seaweed
Has made your happy body and your luminous eyes
And given your mouth the smile of water.

A black and anguished sun is entangled in the twigs
Of your black mane when you hold out your arms.
You play in the sun as in a tidal river
And it leaves two dark pools in your eyes.

Brown and agile child, nothing draws me to you,
Everything pulls away from me here in the noon.
You are the delirious youth of bee,
The drunkedness of the wave, the power of the wheat.

My somber heart seeks you always
I love your happy body, your rich, soft voice.
Dusky butterfly, sweet and sure
Like the wheatfiled, the sun, the poppy, and the water.

✧✧✧✧✧

# 12. గోధుమరంగు హుషారైన పిల్లవాడు

గోధుమరంగు హుషారైన పిల్లవాడు, పండుగా మారే సూర్యుడు,
ధాన్యాన్ని పక్వం చెందిస్తాడు, సముద్రపు నాచును మెలితిప్పుతాడు.
నీ ఆనందపు శరీరాన్ని చేసాడు, నీ వెలుగుతున్న కళ్లనూ ఇచ్చినాడు
నీ నోటికి జలాల చిరునవ్వు ప్రసాదించినవాడు.

నల్లగా ఆందోళనతో ఉన్న సూర్యుడు ఇరుక్కుపోయాడు చిన్ని శాఖలలో
ఆ నల్లటి జూలులో నీవు నీ చేతుల్ని బారజాపినపుడు.
నీవు ఎండలో పొంగే నదిలా ఆడుకుంటావు,
అది నీ కన్నులలో రెండు సరస్సులను విడిచిపెడ్తుంది.

గోధుమరంగు హుషారైన పిల్లవాడా, నన్నేదీ నీవేపు లాగదు,
మధ్యాహ్నం పూట ప్రతిదీ నానుంచి దూరంగా పోతుంది
నీవు మైకం కలిగించే తేనెటీగ యవ్వనానివి.
తరంగాల తాగుబోతు తనానివి, ఉష్ణపు శక్తివి.

నా హుషారైన హృదయం నిన్ను అన్నివేళలా కోరుకుంటుంది
నేను నీ ఆనందపు శరీరాన్ని ప్రేమిస్తాను, నీ చక్కని మెత్తని స్వరాన్ని
మసక సీతాకోక చిలుకా, మధురమై, ఖచ్చితమైన దానివి
గోధుమ పొలంలా, సూర్యుడిలా, గంజాయిలా, నీటిలా!

✧✧✧✧✧

# Canto Xii From The Heights of Macchu Picchu

Arise to birth with me, my brother.
Give me your hand out of the depths
sown by your sorrows.
You will not return from these stone fastnesses.
You will not emerge from subterranean time.
Your rasping voice will not come back,
nor your pierced eyes rise from their sockets.

Look at me from the depths of the earth,
tiller of fields, weaver, reticent shepherd,
groom of totemic guanacos,
mason high on your treacherous scaffolding,
iceman of Andean tears,
jeweler with crushed fingers,
farmer anxious among his seedlings,
potter wasted among his clays—
bring to the cup of this new life
your ancient buried sorrows.
Show me your blood and your furrow;
say to me: here I was scourged
because a gem was dull or because the earth
failed to give up in time its tithe of corn or stone.
Point out to me the rock on which you stumbled,
the wood they used to crucify your body.
Strike the old flints
to kindle ancient lamps, light up the whips

# 13. మచ్చు పిచ్చు శిఖరాల నుంచి
# పన్నెండవ పాట

నాతో పుట్టినావు, సోదరుడా,
లోతుల్లోంచి, నీ చేతిని నాకందించు
నీ దుఃఖాలతో నాటబడింది
ఈ శిలావేగం నుంచి నీవు వెనక్కు రాలేవు
భూమి అడుగు కాలం నుంచి బయటకు రాలేవు
నీ పదునైన స్వరం తిరిగి రాదు
కంటి గుంటల్లోంచి నీ నిశితమైన కళ్లిక రాబోవు.

భూమి లోతుల్లోంచి నావేపు చూడు!
రైతు, చేనేత కార్మికుడు, చలించని గొర్రెలకాపరి,
తెగకుదురు గ్వానాకా లామాలను మచ్చిక చేసేవాడు,
నీ మోసపూరితమైన కట్టడం పైనున్న తాపీ మేస్త్రీ,
ఆండియన్ కన్నీళ్ల మంచు మనిషి
వేళ్లు నలిగిన నగల వ్యాపారి
నారుమడి మధ్య వ్యవసాయదారుడు,
పగిలిన కుండల మధ్య కులాలుడు–
ఈ కొత్త జీవితపు పాత్ర వద్దకు వచ్చి
పాతిపెట్టబడిన పాత దుఃఖాలను చూడండి.
నీ రక్తాన్ని, గాయపు చారను చూపండి.
నాతో చెప్పు – ఇక్కడ నేను కొరడాలతో కొట్టబడ్డాను.
ఒక తళుకురాయి మసకగా ఉందనో,
నేల సకాలానికి – పంటనో, శిలల్నో ఇవ్వలేదనో
నీవు బోర్లాపడిన రాయిని నాకు చూపించు!
నిన్ను శిలువ వేసిన కొయ్యను నాకు చూపించు!
పాత చెకుముకి రాళ్లను కొట్టు,

glued to your wounds throughout the centuries
and light the axes gleaming with your blood.

I come to speak for your dead mouths.

Throughout the earth
let dead lips congregate,
out of the depths spin this long night to me
as if I rode at anchor here with you.

And tell me everything, tell chain by chain,
and link by link, and step by step;
sharpen the knives you kept hidden away,
thrust them into my breast, into my hands,
like a torrent of sunbursts,
an Amazon of buried jaguars,
and leave me cry: hours, days and years,
blind ages, stellar centuries.

And give me silence, give me water, hope.

Give me the struggle, the iron, the volcanoes.

Let bodies cling like magnets to my body.

Come quickly to my veins and to my mouth.

Speak through my speech, and through my blood.

✧✧✧✧✧

అనాది దీపాలను వెలిగించు, శతాబ్దాల నుండి
నీ గాయాలకు హత్తుకున్న కొరడాలను తగలబెట్టు!
నీ రక్తంతో తడిచిన గొడ్డళ్లకు నిప్పుపెట్టు!

నీ మృతిచెందిన నోర్లకు బదులు నన్ను మాట్లాడనీ!

భూమినిండా
చచ్చిన పెదాలు సమావేశం కానీ
లోలోతుల్లోంచి దీర్ఘరాత్రిని వడకనీ,
నీతో నేను వచ్చి ఇక్కడ లంగరు వేసినట్లు.

ప్రతి విషయాన్ని నీకు వివరించనీ, పూస గుచ్చినట్లు
ఆధారం తరువాత ఆధారం, మెట్టు తరువాత మెట్టు
దాచిన కత్తులకు పదునుపెట్టు,
నా రొమ్ములోకి బలంగా గుచ్చు, నా చేతుల్లోకి,
సూర్యకిరణ ప్రవాహంలా వేగంగా,
ఖననం చేయబడిన జాగ్వార్ పులుల అమెజాన్‌లా!
నన్ను ఏడ్వనీ గంటలు, దినాలు, సంవత్సరాలు
అంధకార యుగాలు, తారా శతాబ్దాలు.

నాకు నిశ్శబ్దాన్నివ్వు, నీళ్లివ్వు, ఆశనూ!

నాకు పోరాటాన్నివ్వు, లోహాన్నీ, అగ్ని పర్వతాల్నీ!

నా దేహానికి శరీరాలు అయస్కాంతంలా అతుక్కోనీ!

నా రక్తనాళాల్లోకిరా వేగంగా, నా నోట్లోకి కూడా!

నా సంభాషణతో మాట్లాడు, నా రక్తం ద్వారా కూడా!

✧✧✧✧✧

# Castro Alves From Brazil

Castro Alves from Brazil, for whom did you sing?
Did you sing for the flower? For the water
whose beauty whispered words to the stones?
Did you sing to the eyes, to the torn profile
of the woman you once loved? For the spring?

Yes, but those petals were not dewed,
those black waters had no words,
those eyes were those who saw death,
still burning the tortures behind love,
Spring was splashed with blood.

I sang for the slaves, aboard the ships
as a dark branch of wrath.
They travelled, and bled from the ships
leaving us the weight of a stolen blood.

I sang in those days against the inferno,
against the sharp languages of greed,
against the gold drenched in the torment,
against the hand that rose the whip,
against the maestros of darkness.

Each rose had one dead man in their roots.
The light, the night, the sky were covered in tears,
the eyes separated from wounded hands
and it was my voice the only one to fill the silence.

# 14. బ్రెజిల్ నుండి కాస్ట్రో ఆల్వేస్

బ్రెజిల్ వాసి ఓ కాస్ట్రో ఆల్వేస్, నీవు పాడుతున్నదెవరి కోసం?
ఏదన్నా పుష్పం కోసమా? లేక నీటికోసమా
దాని అందం శిలలతో మాటలుగా గుసగుసలాడిందే!
నీవు పాడింది కనుల గురించా, లేక నీవు ఒకప్పుడు
ప్రేమించిన మాసిపోయిన యువతి రూపం గురించా? వసంతం కోసమా!

అవును, ఆ రేకలపై మంచుబిందువులు లేవు,
ఆ నల్లటి నీళ్లకు మాటలు రావు.
ఆ కళ్లు చూసాయి మృత్యువును
ప్రేమ వెనుక చిత్రహింసలతో కాలుతున్నదానిని,
రక్తంతో తడిచిన వసంతాన్ని,

నేను బానిసల కోసం గానం చేసాను, ఓడలపై
ఆగ్రహపు నల్లటి శాఖగా
వాళ్లు ప్రయాణం చేసారు, ఓడల నుంచి రక్తం స్రవించారు
దొంగిలించిన రక్తపు భారాన్ని మాపై వదిలారు.

అగ్ని జ్వాలలకు వ్యతిరేకంగా ఆనాడు నేను పాడాను
పదునైన అత్యాశ భాషలకు వ్యతిరేకంగా,
హింసలలో తడిచిన స్వర్ణానికి వ్యతిరేకంగా
కొరడాను పైకెత్తిన చేతికి వ్యతిరేకంగా
చీకటి పెత్తందార్లకు వ్యతిరేకంగా.

–'ప్రతి గులాబి చెట్టు కుదుర్లో ఒక మృతుడుంటాడు,
కాంతి, రాత్రి, ఆకాశం కన్నీళ్లతో కప్పబడతాయి,
గాయపడిన చేతుల్నుంచి విడదీయబడిన నేత్రాలతో
ఈ నిశ్శబ్దాన్ని నింపింది నా ఒక్క స్వరమే'–

I wanted that from the man we could be rescued,
I believed that the route passed through the man,
and from there destiny would be made.
I sang for those who had no voice.
My voice hit doors that until then were closed
so that, fighting, Freedom could be let in.

Castro Alves from Brazil, now that your pure book
is reborn to a free land,
let me, poet of our America,
to crown your head with the laurels of the people.
Your voice joined the eternal and loud voice of the men.
You sang well. You sang how it must be sung.

✧✧✧✧✧

మనం రక్షించాల్సిన వ్యక్తి నుంచి ఈ మాట వినాలనుకుంటాను నేను.
అతడి ద్వారా సరైన దారి దొరుకుతుందంటాను.
ఆ దారిగుండా అంతిమ గమ్యం చేరుకుంటాము.
గొంతులేని వారికోసం నేను గానం చేస్తాను.
అప్పటి వరకు మూసుకున్న తలుపులను నా గొంతు తాకుతుంది.
ఆ విధంగా యుద్ధం చేస్తూ స్వేచ్ఛను లోపలికి తెద్దాం.

బ్రెజిల్ వాసి కాస్ట్రో అల్వేస్, ఇప్పుడు నీ స్వచ్ఛమైన పుస్తకం
ఓ స్వేచ్ఛా దేశంలో పునర్జన్మించింది.
మన అమెరికా కవినైన నన్ను
ప్రజలిచ్చిన కీర్తిలారెల్ లతలతో నీకు కిరీటాన్ని తొడగనీ!
నీ స్వరం శాశ్వత గంభీర స్వరాల మనుషులను చేరుకున్నది.
నీవు అద్భుతంగా గానం చేసావు! ఎలా పాడాలో అలా పాడావు!

✧✧✧✧✧

## Cat’s Dream

How neatly a cat sleeps,
sleeps with its paws and its posture,
sleeps with its wicked claws,
and with its unfeeling blood,
sleeps with all the ringsa
series of burnt circleswhich
have formed the odd geology
of its sand-colored tail.

I should like to sleep like a cat,
with all the fur of time,
with a tongue rough as flint,
with the dry sex of fire;
and after speaking to no one,
stretch myself over the world,
over roofs and landscapes,
with a passionate desire
to hunt the rats in my dreams.

I have seen how the cat asleep
would undulate, how the night
flowed through it like dark water;
and at times, it was going to fall
or possibly plunge into
the bare deserted snowdrifts.
Sometimes it grew so much in sleep

# 15. మార్జాల స్వప్నం

ఎంత చక్కగా పిల్లి నిద్రిస్తుంది!
హాయిగా కాళ్లు ముడుచుకుని, చక్కటి రీతిలో,
మోసపు గోళ్లను దాచుకుని మరీ,
ఏ భావమూ కనపడని రక్తంతో,
నిద్రిస్తుంది అన్ని వలయాల్లో,
కాలి మాడిన వలయాల్లో,
ఒక విచిత్ర భూస్థితిని సృజిస్తుంది
తన ఇసుకరంగు తోకతో!

నాకూ అలా పిల్లిలా పడుకోవాలనుంటుంది.
కాలపు ఉన్ని రక్షణలో,
చెకుముకు రాయి కన్నా గట్టిదైన నాలుకతో,
అగ్నిలా జ్వలించే పొడి శృంగారంతో,
ఎవ్వరితోనూ మాట్లాడకుండా
ప్రపంచం మీద సాగదీసుకుని
పైకప్పుల మీద, ప్రకృతి దృశ్యాల మీద
ఒక ఉద్వేగపు కోరికతో,
కలల్లో ఎలుకల్ని వేటాడుతూ–

నేను గమనించాను పిల్లి ఎలా నిద్రపోతుందో,
అలల్లా కదులుతూ, ఎలా రాత్రి చిక్కటి నీటిలా
దానిలో ప్రవహిస్తుందో, ఒక్కోసారి పడిపోబోతూ,
చెంగున ఎగిరి, గంతువేసి,
నగ్నంగా ఉన్న మంచు ఎడారిలోకి దూకుతుంది.

like a tiger's great-grandfather,
and would leap in the darkness over
rooftops, clouds and volcanoes.

Sleep, sleep cat of the night,
with episcopal ceremony
and your stone-carved moustache.
Take care of all our dreams;
control the obscurity
of our slumbering prowess
with your relentless heart
and the great ruff of your tail.

Translated by **Alastair Reid**

✧✧✧✧✧

ఒక్కోసారి నిద్రలో ఎంత ఉబ్బుతుందంటే
పులికి ముత్తాతలా!
చీకటి మాటున దూకుతుంది
పైకప్పుల మీద, మేఘాల మీద, అగ్ని పర్వతాలపై!

నిద్రపో, నిద్రపో రాత్రి మార్జాలమా!
చర్చి బిషప్‌ల ఉత్సవ రీతిలో
శిలలో శిల్పీకరించిన గడ్డంతో
నీ కలలన్నిటినీ పదిలపరచుకో!
మా అస్పష్టతను నియంత్రిస్తూ
నిదురిస్తున్న నైపుణ్యాన్ని మేల్కొలుపు,
నీ విశ్రాంతి లేని హృదయంతో,
నీ గొప్ప కుచ్చు తోకతో!

✧✧✧✧✧

## 16. Chant To Bolivar

Our Father thou art in Heaven,
in water, in air
in all our silent and broad latitude
everything bears your name, Father in our dwelling:
your name raises sweetness in sugar cane
Bolivar tin has a Bolivar gleam
the Bolívar bird flies over the Bolivar volcano
the potato, the saltpeter, the special shadows,
the brooks, the phosphorous stone veins
everything comes from your extinguished life
your legacy was rivers, plains, bell towers
your legacy is our daily bread, oh Father.

✧✧✧✧✧

# 16. బొలివర్‌కు మంత్రోచ్ఛాటన

స్వర్గంలో ఉన్న మా తండ్రీ!
నీటిలో, గాలిలో,
మా మొత్తం నిశ్శబ్ద, విశాల అక్షాంశంలో
ప్రతిదీ నీ పేరును కలిగి ఉన్నది; మా నివాసంలో ఉన్న తండ్రీ!
చెరుకుగడలోని మాధుర్యం నీ పేరు.
బొలివర్ తగరం టిన్నుకు బొలివర్ మెరుపున్నది.
బొలివర్ పక్షి ఎగుర్తుంది బొలివర్ అగ్నిపర్వతంపై,
బంగాళదుంప, సాల్ట్‌పీటర్ తుపాకి మందు, ప్రత్యేకమైన నీడలు,
సెలయేర్లు, భాస్వరపు శిలల నాళాలు,
ప్రతిదీ నీ ఆరిపోయిన జీవితం నుంచే వస్తాయి.
నీ వారసత్వం నదులు, మైదానాలు, గంటల బురుజులు
నీ వారసత్వం మా దైనందిన ఆహారం, ఓ మా తండ్రీ!

✧✧✧✧✧

## Clenched Soul

We have lost even this twilight.
No one saw us this evening hand in hand
while the blue night dropped on the world.

I have seen from my window
the fiesta of sunset in the distant mountain tops.

Sometimes a piece of sun
burned like a coin in my hand.

I remembered you with my soul clenched
in that sadness of mine that you know.

Where were you then?
Who else was there?
Saying what?
Why will the whole of love come on me suddenly
when I am sad and feel you are far away?

The book fell that always closed at twilight
and my blue sweater rolled like a hurt dog at my feet.

Always, always you recede through the evenings
toward the twilight erasing statues.

✧✧✧✧✧

# 17. బిగించిన ఆత్మ

మేము కోల్పోయాము ఈ సంధ్యాసమయాన్ని కూడా,
ఎవరూ చూడలేదు ఈ సాయంకాలం మేం చేతిలో చేయి వేసుకుని నడవడం,
ప్రపంచం మీద నీలిరాత్రి పడేంతలోపు.

నా కిటికీ నుంచి చూసాను
దూరపు కొండల శిఖరాలపై సూర్యాస్తమయపు విందు

ఒక్కోసారి సూర్యుడి శకలం
నా చేతిలోని నాణెంలా కాలుతుంది.

నిన్ను గుర్తు తెచ్చుకున్నాను నా బిగించిన ఆత్మతో
నీకు తెలిసిన నా విచారంలో,

ఎక్కడున్నావప్పుడు నీవు?
నీతోపాటు ఎవరున్నారు?
ఏం మాట్లాడుకున్నారు? ఎందుకు ఈ ప్రేమంతా
చటుక్కున నాపైన విరుచుకుపడింది, నేను విచారంగా
ఉన్నపుడు, నీవు దూరంగా ఉన్నావని అనుకున్నపుడు?

సంధ్యాసమయంలో ఎప్పుడూ మూసుకునే పుస్తకం కిందపడింది
నీ నీలి స్వెట్టరు గాయపడిన కుక్కలా నా పాదాల వద్దకు దొర్లింది.

ఎప్పుడు, ఎల్లప్పుడూ నీవు సాయంకాలాల గుండా వెళ్లిపోతావు,
విగ్రహాలను చెరుపుకుంటూ సంధ్యాకాంతుల వేపు.

✧✧✧✧✧

## Death Alone

There are lone cemeteries,
tombs full of soundless bones,
the heart threading a tunnel,
a dark, dark tunnel :
like a wreck we die to the very core,
as if drowning at the heart
or collapsing inwards from skin to soul.

There are corpses,
clammy slabs for feet,
there is death in the bones,
like a pure sound,
a bark without its dog,
out of certain bells, certain tombs
swelling in this humidity like lament or rain.

I see, when alone at times,
coffins under sail
setting out with the pale dead, women in their dead braids,
bakers as white as angels,
thoughtful girls married to notaries,
coffins ascending the vertical river of the dead,
the wine-dark river to its source,
with their sails swollen with the sound of death,
filled with the silent noise of death.

# 18. ఒంటరిగా మృత్యువు

అక్కడ ఉన్నాయి ఒంటరి స్మశానాలు.
సమాధుల నిండా చప్పుడు రాని ఎముకలు.
హృదయం ఒక సొరంగాన్ని తవ్వుతుంది తనలో,
ఆ చీకటి, చీకటి సొరంగంలో కదిలిపోతుంది.
ఓ విధ్వంసంలా మనం మూలం వరకు మరణిస్తాము,
హృదయం మునిగినట్లు
లేదా చర్మం నుంచి ఆత్మవరకు లోపలికి కుంచించుకుపోయినట్లు.

అక్కడ ఉన్నాయి శవాలు.
కాళ్లకు బదులు తడిచిన నాపరాళ్లు
అక్కడ ఎముకలలో మృత్యువున్నది
ఒక స్వచ్ఛమైన శబ్దంలా,
కుక్కలేని మొరుగులా
కొన్ని గంటల్లోంచి, కొన్ని సమాధుల్లోంచి,
ఈ ఉక్కబోతను ఎక్కువ చేస్తూ ఏడుపులా, వర్షంలా!

నేను చూసాను, ఒంటరిగా అనేకసార్లు
తెరచాప కింద శవపేటికలను,
పాలిపోయిన మృతులతో, స్త్రీలు తమ జడలతో,
రొట్టెలు చేసేవాళ్లు తెల్లగా దేవదూతల్లా,
తెలివిగల ఆడపిల్లలు నోటరీలను పెళ్లి చేసుకునేవాళ్లు
శవపేటికలు ఎక్కుతున్నాయి మృతుల ఊర్ధ్వ ప్రవాహ నదిని.
ద్రాక్షరంగు నది దాని మూలానికి,
ఉబ్బిన తెరచాపలు మృత్యుశబ్దాలకు
నింపబడుతున్నాయి మృత్యు నిశ్శబ్ద నాదాలతో.

Death is drawn to sound
like a slipper without a foot, a suit without its wearer,
comes to knock with a ring, stoneless and fingerless,
comes to shout without a mouth, a tongue, without a throat.
Nevertheless its footsteps sound
and its clothes echo, hushed like a tree.

I do not know, I am ignorant, I hardly see
but it seems to me that its song has the colour of wet violets,
violets well used to the earth,
since the face of death is green,
and the gaze of death green
with the etched moisture of a violet's leaf
and its grave colour of exasperated winter.

But death goes about the earth also, riding a broom
lapping the ground in search of the dead -
death is in the broom,
it is the tongue of death looking for the dead,
the needle of death looking for the thread.

Death lies in our beds :
in the lazy mattresses, the black blankets,
lives a full stretch and then suddenly blows,
blows sound unknown filling out the sheets
and there are beds sailing into a harbour
where death is waiting, dressed as an admiral.

✧✧✧✧✧

మృత్యువు ధ్వనిస్తుంది
పాదంలేని పాదరక్షలా, తొడిగేవాడు లేని సూటులా
ఉంగరంతో తలుపు తడ్తుంది, రాయీ ఉండదు, వేలూ ఉండదు.
వస్తుంది నోరు లేకుండా అరవడానికి, నాలుక లేదు, గొంతూలేదు.
అయినా దాని కాళ్లు చప్పుడు చేస్తాయి,
దుస్తులు ప్రతిధ్వనిస్తాయి, చెట్ల నోరు మూయబడి!

నాకు తెలియదు, నేను అమాయకుడిని, నేను చూడలేను
కానీ నేననుకుంటాను దాని పాట రంగు వయొలెట్–ఊదావర్ణమని
వయొలెట్లు నేలకు సుపరిచితమే!
అయితే మృత్యువదనం ఆకుపచ్చ వర్ణం,
మృత్యువీక్షణం ఆకుపచ్చ వర్ణం,
ఊదారంగు ఆకుపై చెక్కిన చెమ్మ తడి
దాని సమాధి రంగు కోపించిన శీతాకాలంలా ఉంటుంది.

చీపురుకట్ట మీద స్వారీ చేస్తూ మృత్యువు, నేలపై తిరుగుతుంది
మృతులకోసం వెదుకుతూ కలయ చూస్తుంది.
చీపురు కట్టలో ఉన్నది మృత్యువు.
అది మృతుల కోసం వెదుకుతున్న నాలుక.
మృత్యువు సూది దారం కోసం వెదుకుతున్నది.

మృత్యువు మన శయ్యలపై శయనిస్తుంది.
బద్ధకపు పరుపులలో, నల్లటి దుప్పట్లలో,
పూర్తికాలం జీవించి, అకస్మాత్తుగా ఊదుతుంది,
దుప్పట్ల నుంచి శబ్దం బయటకు పోయేలా గట్టిగా,
హార్బరులోకి మంచాలు ప్రయాణం చేస్తుంటాయి.
అక్కడ మృత్యువు వేచి వుంటుంది, అడ్మిరల్ దుస్తులలో!

✧✧✧✧✧

# Drunk As Drunk

Drunk as drunk on turpentine
From your open kisses,
Your wet body wedged
Between my wet body and the strake
Of our boat that is made of flowers,
Feasted, we guide it - our fingers
Like tallows adorned with yellow metal -
Over the sky's hot rim,
The day's last breath in our sails.

Pinned by the sun between solstice
And equinox, drowsy and tangled together
We drifted for months and woke
With the bitter taste of land on our lips,
Eyelids all sticky, and we longed for lime
And the sound of a rope
Lowering a bucket down its well. Then,
We came by night to the Fortunate Isles,
And lay like fish
Under the net of our kisses.

Translated from the Spanish by **Christopher Logue**

✧✧✧✧✧

# 19. తాగుబోతుగా తాగుబోతు

టర్పెంటైన్ మీద తాగుబోతుగా తాగుబోతు
నీ బాహ్య చుంబనాల నుంచి,
నీ చెమ్మగిల్లిన శరీరపు అంచు నుంచి,
నా తడిచిన దేహం, పూలతో చేసిన పడవ అంచుల మధ్య
మనం విందు చేసుకున్నాం, మన వేళ్లను కదిపి
పసుపు లోహంతో అలంకరించబడిన కొవ్వు శకలాల్లా
ఆకాశపు వేడి అంచును తడిమాము.
మన తెరచాపలలో ఆ దినపు ఆఖరి ఊపిరితో.

కాలానికి విషువత్తుకు మధ్య సూర్యుడిలా
మగతగా పెనవేసుకుని ఇద్దరం
నెలల పాటు పయనించి మేలుకున్నాం,
నేల చేదు మన పెదాలపై
అంటుకున్న కనురెప్పలతో, మనం నిరీక్షించాం సున్నం కోసం
బక్కెట్టును బావిలోకి జారవిడిచే చేదతాడు ధ్వనికోసం
అప్పుడు మనం రాత్రిపూట చేరుకుంటాం అదృష్ట దీవులకు
చేపల్లా పడుకుంటాం
మన ముద్దుల వల కింద!

✧✧✧✧✧

## Enigma With Flower

Victory. It has come late, I had not learnt
how to arrive, like the lily, at will,
the white figure, that pierces
the motionless eternity of earth,
pushing at clear, faint, form,
till the hour strikes: that clay,
with a white ray, or a spur of milk.
Shedding of clothing, the thick darkness of soil,
on whose cliff the fair flower advances,
till the flag of its whiteness
defeats the contemptible deep of night,
and, from the motion of light,
spills itself in astonished seed.

✧✧✧✧✧

# 20. పొదుపుకథ పువ్వుతో

విజయం. ఆలస్యంగా వచ్చింది. నేను నేర్చుకోలేదు.
ఎలా రావాలో, లిల్లీలా, నాకిష్టమైనప్పుడు,
తెల్లటి రూపం, నేలయొక్క చలనరహిత శాశ్వతత్వాన్ని
గుచ్చుకుపోతుంది, స్వచ్ఛమైన
మసక రూపాన్ని ముందుకుతోస్తూ,
గంట కొట్టేవరకూ, ఆ మట్టి,
ఒక తెల్లటి కిరణంతో, లేదా పాలమీగడ తెట్టుతో
దుస్తుల్ని విడిచి, నేల చిక్కటి చీకటి.
దాని శిఖరం మీద అందమైన పువ్వు ముందుకు పోతుంది.
దాని తెల్లటి జెండా
నీచమైన గాఢరాత్రిని ఓడించేంత వరకూ
ఓ అద్భుత కాంతి చలనం
తనని తాను ఆశ్చర్యపు విత్తనంలో విరజిమ్మేంత వరకూ!

✧✧✧✧✧

# Enigmas

You've asked me what the lobster is weaving there with
his golden feet?
I reply, the ocean knows this.
You say, what is the ascidia waiting for in its transparent
bell? What is it waiting for?
I tell you it is waiting for time, like you.
You ask me whom the Macrocystis alga hugs in its arms?
Study, study it, at a certain hour, in a certain sea I know.
You question me about the wicked tusk of the narwhal,
and I reply by describing
how the sea unicorn with the harpoon in it dies.
You enquire about the kingfisher's feathers,
which tremble in the pure springs of the southern tides?
Or you've found in the cards a new question touching on
the crystal architecture
of the sea anemone, and you'll deal that to me now?
You want to understand the electric nature of the ocean
spines?
The armored stalactite that breaks as it walks?
The hook of the angler fish, the music stretched out
in the deep places like a thread in the water?

I want to tell you the ocean knows this, that life in its
jewel boxes
is endless as the sand, impossible to count, pure,
and among the blood-colored grapes time has made the
petal

# 21. సమస్యలు

నీవు నన్నడిగావు ఆ రొయ్య తన బంగరు పాదాలతో, ఏం చేస్తున్నదని?
నేనన్నాను– 'సముద్రానికి తెలుసు ఆ విషయం'
నీవు నన్నడిగావు– ఆ సముద్రపు శంకువు– అస్సిడియా తన పారదర్శక గంటతో
ఏం చేస్తున్నది, దేనికై వేచిచూస్తున్నదని?
నేనన్నాను– 'అదీ నీలానే వేచిచూస్తున్నది కాలం కోసం'–
నీవడిగావు– ఆ మాక్రొసిస్టు ఆల్గే ఎవరిని తన చేతుల్తో హత్తుకున్నదని?
పరిశీలించు, పరిశీలించు, ఓ ప్రత్యేకమైన ఘడియలో చెబుతుంది సముద్రం.
నీవడిగావు– నరవాల్ వంచనాదంతం గురించి, నేను చెప్పాను.
–ఎలా నీటి గుర్రం తన హార్పూన్‌తో సహా ఎలా చనిపోతుందో!
నీవు కింగ్‌ఫిషర్ పక్షి ఈకల గురించి అడిగావు–
అవి దక్షిణదిక్కు ఆటుపోట్ల స్వచ్ఛమైన జలధారలకు వణుకుతాయి.
నీవు కార్డులలో కనుగొన్నావు స్ఫటిక నిర్మాణం మోస్తున్న కొత్త ప్రశ్నను.
సీ ఆనిమోన్‌ను, దాని గురించి నన్ను అడుగుతున్నావు.
నీవు అర్థం చేసుకోదలుచుకున్నావు సముద్రంలోనివి విద్యుత్ వెన్నుపూసలను
నడుస్తున్నపుడు విరిగిపోయే కవచాల స్టాలక్టైట్‌ను,
ఏంగ్లర్ చేప కొక్కేన్ని, నీటిలో దారంలా లోతైన ప్రదేశాలలో సాగే సంగీతాన్ని.

నేను చెబుదామనుకున్నాను, అది సముద్రానికి తెలుసని, దాని నగలపెట్టెలో
జీవితం ఇసుకలా అనంతమని, లెక్కించలేని, స్వచ్ఛమైనదనీ,
రక్తవర్ణ ద్రాక్షల మధ్య కాలం తయారుచేసిన మెరిసే గట్టిరేకలు,
జెల్లీచేపను కాంతివంతం చేసి, దాని ముడులు విప్పదీసి, దాని

hard and shiny, made the jellyfish full of light
and untied its knot, letting its musical threads fall
from a horn of plenty made of infinite mother-of-pearl.

I am nothing but the empty net which has gone on ahead
of human eyes, dead in those darknesses,
of fingers accustomed to the triangle, longitudes
on the timid globe of an orange.

I walked around as you do, investigating
the endless star,
and in my net, during the night, I woke up naked,
the only thing caught, a fish trapped inside the wind.

Translated by **Robert Bly**

సంగీత దారాలు పడిపోగా, అనంతపు ముత్యాలమాత
దారాలనుంచి తయారు చేసినట్లు.

నేను ఓ ఖాళీ వలను, అది మానవుల నేత్రాలకన్నా ముందుకు వెళ్లిపోయింది.
చీకట్లలో మృతిచెందింది. త్రికోణానికి అలవాటుపడిన వేళ్లు,
పిరికి నారింజ గోళాల రేఖాంశాల పరిమితులు,
నీలానే నేను చుట్టూరా నడిచాను. అంతులేని తారను పరిశోధిస్తూ
నా వలలో, రాత్రిపూట, నేను నిద్రమేలుకున్నాను నగ్నంగా,
నేను పట్టుకున్నదల్లా, గాలిలో చిక్కుపడిన చేపను.

✧✧✧✧✧

# Entrance Of The Rivers

Beloved of the rivers,beset
By azure water and transparent drops,
Like a tree of veins your spectre
Of dark goddess biting apples:
And then awakening naked
To be tattoed by the rivers,
And in the wet heights your head
Filled the world with new dew.

Water rose to your waist,
You are made of wellsprings
And lakes shone on your forehead.
From your sources of density you drew
Water like vital tears
And hauled the riverbeds to the sand
Across the planetary night,
Crossing rough, dilated stone,
Breaking down on the way
All the salt of geology,
Cutting through forests of compact walls
Dislodging the muscles of quartz.

✧✧✧✧✧

# 22. నదీ ముఖద్వారాలు

నదుల ప్రేమికుడా!
నీలిరంగు జలాలు, పారదర్శక నీటి బిందువులతో ఆకర్షింపబడి
రక్తనాళాల వృక్షంలా, నీ రాజదండం ఉన్నది.
ఏపిల్ పళ్లను కొరుకుతున్న చీకటి దేవతలతో,
నగ్నంగా ఉన్నన మెలకువ
నదులతో పచ్చబొట్టు పొడిపించుకోగా
తడి శిఖరాలలో నీ శిరస్సు
కొత్త పొగమంచుతో ప్రపంచాన్ని నింపుతుంది.

నీళ్లు నీ నడుం వరకు వచ్చాయి,
నీ నుదుటిమీద కానవచ్చే జలధారలు, సరస్సులతో
చేయబడి ప్రకాశిస్తున్నావు నీవు.
నీ మూలపు సాంద్రత నుంచి నీవు నీటిని
ముఖ్యమైన జీవ అశ్రువులుగా తెస్తున్నావు.
నది అడుగు భాగాల్ని ఇసుకవేపు నెడ్తున్నావు,
గ్రహరాత్రులకు అడ్డంగా
గరుక కఠిన శిలలను దాటి
దారిలో విరగగొడుతున్నావు
భూగర్భశాస్త్రపు లవణాల్ని మొత్తం!
అడవుల చిక్కటి గోడలను కోసుకుంటూ,
క్వార్ట్జ కండలను తొలగదోసుకుంటూ!

✧✧✧✧✧

# Fable Of The Mermaid and The Drunks

All those men were there inside,
when she came in totally naked.
They had been drinking: they began to spit.
Newly come from the river, she knew nothing.
She was a mermaid who had lost her way.
The insults flowed down her gleaming flesh.
Obscenities drowned her golden breasts.
Not knowing tears, she did not weep tears.
Not knowing clothes, she did not have clothes.
They blackened her with burnt corks and cigarette stubs,
and rolled around laughing on the tavern floor.
She did not speak because she had no speech.
Her eyes were the colour of distant love,
her twin arms were made of white topaz.
Her lips moved, silent, in a coral light,
and suddenly she went out by that door.
Entering the river she was cleaned,
shining like a white stone in the rain,
and without looking back she swam again
swam towards emptiness, swam towards death.

✧✧✧✧✧

# 23. జలకన్య-తాగుబోతుల కథ

ఆ మనుష్యులు లోపల ఉన్నారు,
ఆమె నగ్నంగా అక్కడకు వచ్చేసరికి.
వాళ్లు తాగుతున్నారు, తాగి ఉమ్ముతున్నారు.
కొత్తగా నది నుంచి వచ్చింది ఆమె, ఏమీ తెలియనిది.
ఆమె దారితప్పిన జలకన్య.
మెరుస్తున్న ఆమె శరీరంపై  వాళ్ల దూషణలు ప్రవహించాయి.
ఆమె స్వర్ణ వక్షోజాలను వాళ్ల నీచపు మాటలు ముంచివేసాయి.
కన్నీళ్లు తెలియవామెకు, ఏడ్చి కన్నీళ్లు కార్చలేదామె.
వస్త్రాలు తెలియవామెకు, దుస్తులు ధరించలేదామె!

మండుతున్న బిరడాలు, సిగరెట్టు ముక్కలతో కాల్చినారామెను నల్లగా,
మధుశాల నేలమీద దొర్లించినారు హేళనగా,
ఒక్కమాట మాట్లాడలేదామె, మాటలు రావు కనుక.
ఆమె కనుల రంగు సుదూర ప్రేమ వర్ణం.
నిశ్శబ్దంగా కదిలాయి ఆమె పెదాలు పగడాల కాంతిలో,
చటుక్కున ఆమె వెళ్లిపోయింది బయటకు తలుపు తెరుచుకుని,
నదిలోకి వెళ్లి తనను తాను శుభ్రం చేసుకున్నది.
వానలో తడిచి పరిశుద్ధమైన తెల్లటి పాలరాయిలా,
వెనక్కి తిరిగి చూడకుండా ఈదుతూ వెళ్లిపోయింది.
శూన్యం వేపు ఈదుతూ వెళ్లిపోయింది, మృత్యువు వేపు!

✧✧✧✧✧

# Finale

Matilde, years or days
sleeping, feverish,
here or there,
gazing off,
twisting my spine,
bleeding true blood,
perhaps I awaken
or am lost, sleeping:
hospital beds, foreign windows,
white uniforms of the silent walkers,
the clumsiness of feet.

And then, these journeys
and my sea of renewal:
your head on the pillow,
your hands floating
in the light, in my light,
over my earth.

It was beautiful to live
when you lived!

The world is bluer and of the earth
at night, when I sleep
enormous, within your small hands

✧✧✧✧✧

## 24. అంత్యము

మటిల్డె, సంవత్సరాలు, రోజులు,
నిద్రిస్తూ, జ్వరంగా
ఇక్కడ, అక్కడ
చూడడం మాని
నా వెన్నెముకను మెలివేస్తూ ఉండగా
నిజరక్తాన్ని ఓడుతూ
బహుశా మేలుకుంటాను నేను.
లేదా కోల్పోతాను, నిద్రిస్తూ-
హాస్పిటల్ మంచాలు, విదేశపు విధవలు,
నిశ్శబ్దంగా నడిచేవాళ్ల తెల్లటి ఒకేరంగు దుస్తులు.
పాదాల చిందరవందర.

అప్పుడు, ఈ ప్రయాణాలు,
పునరావృతపు సముద్రం,
తలగడమీద నీ శిరస్సు,
నీ చేతులు తేలుతూ
వెలుగులో, నా వెలుగులో,
నా నేలపై.
నీవు జీవించిన చోట
జీవించడం ఓ అందమైన అనుభవం!

ఈ ప్రపంచం మరింత నీలివర్ణం,
రాత్రిపూట నేలకూడా,
నేను గాఢంగా నిద్రపోయినప్పుడు
నీ చిన్ని చేతులలో!

✧✧✧✧✧

## Fleas Interest Me So Much

Fleas interest me so much
that I let them bite me for hours.
They are perfect, ancient, Sanskrit,
machines that admit of no appeal.
They do not bite to eat,
they bite only to jump;
they are the dancers of the celestial sphere,
delicate acrobats
in the softest and most profound circus;
let them gallop on my skin,
divulge their emotions,
amuse themselves with my blood,
but someone should introduce them to me.
I want to know them closely,
I want to know what to rely on.

✧✧✧✧✧

## 25. జోరీగలపై నాకు ఆసక్తి ఎక్కువ

జోరీగలు నన్ను ఆకర్షిస్తాయి మిక్కిలిగా,
అందుకే వాటిని నన్ను గంటలకొద్దీ కుట్టేందుకు అనుమతిస్తాను.
పరిపూర్ణమైనవి, అనాది కాలం నాటివి, సంస్కృతంలా,
ఏ విజ్ఞాపననూ అంగీకరించవు.
తినడానికి కుట్టవు
ఎగిరి గంతు వేయడానికే కుడతాయి
దివ్యగోళంలో నర్తకులు అవి.
సున్నితమైన విన్యాసాలు చేసే కళాకారులు,
మృదువైన, గూఢమైన సర్కస్‌లో;
నా చర్మంపైన పరిగెత్తనీ,
వాటి ఉద్వేగాల్ని బయటపెట్టనీ,
నా రక్తంతో సంతోషపడనీ,
అయితే ఎవరో ఒకరు నన్ను వాటికి పరిచయం చేయాలి.
వాటిని దగ్గరగా పరిశీలన చేయాలి
దేనిని నమ్మాలో నేను తెలుసుకోవాలి.

✧✧✧✧✧

# From – Twenty Poems Of Love

I can write the saddest lines tonight.

Write for example: ‘The night is fractured
and they shiver, blue, those stars, in the distance’

The night wind turns in the sky and sings.
I can write the saddest lines tonight.
I loved her, sometimes she loved me too.

On nights like these I held her in my arms.
I kissed her greatly under the infinite sky.

She loved me, sometimes I loved her too.
How could I not have loved her huge, still eyes.

I can write the saddest lines tonight.
To think I don’t have her, to feel I have lost her.

Hear the vast night, vaster without her.
Lines fall on the soul like dew on the grass.

What does it matter that I couldn’t keep her.
The night is fractured and she is not with me.

That is all. Someone sings far off. Far off,
my soul is not content to have lost her.

As though to reach her, my sight looks for her.
My heart looks for her: she is not with me

# 26. కవిత (ఇరవై ప్రేమ కవితలు)

ఈ రాత్రి అత్యంత విచారకరమైన చరణాలు వ్రాస్తాను.

ఉదాహరణకు– రాత్రి విరిగింది ముక్కలుగా,
సుదూరంగా ఉన్న నక్షత్రాలు వణికాయి భయభయంగా!
రాత్రి గాడ్పు నింగిలో కలయతిరుగుతూ చేసింది గానం,

ఈ రాత్రి నేను అత్యంత విచారకరమైన చరణాలు వ్రాస్తాను, నిజం,
నేనామెను, ప్రేమించాను, కొద్దిసార్లు ఆమెకూడా ప్రేమించింది నన్ను.

ఇటువంటి రాత్రులలో ఓ రాత్రి ఆమెను నా చేతులలో ఇముడ్చుకున్నాను
అనంతాకాశం క్రింద ఆమెను గాఢంగా ముద్దు పెట్టుకున్నాను.

ఆమె నన్ను ప్రేమించింది, కొద్దిసార్లు నేనూ ఆమెను ప్రేమించాను.
ఎలా ప్రేమించకుండా ఉండగలను. ఆమె నిశ్చల విశాల నేత్రాలను?

అత్యంత విషాదకరమైన చరణాలను వ్రాస్తాను నేను ఈ రాత్రి.
ఆమె ఇప్పుడు నా దగ్గర లేదనీ, ఆమెను పోగొట్టుకున్నాననీ,

ఈ దీర్ఘరాత్రి, ఇంకింత దీర్ఘమైనది ఆమె లేక,
గడ్డిమీద పొగమంచులా వాక్యాలు పడుతున్నాయి ఆత్మమీద.

ఆమెను ఉంచుకోలేకపోతే ఏమవుతుందేమిటి?
రాత్రి విరిగింది ముక్కలుగా, ఆమె నాతో లేకున్నది.

అంతే, ఎవరో పాడుతున్నారు, ఎక్కడో, ఎక్కడో దూరంగా,
ఆమెను పోగొట్టుకున్నందుకో ఏమో, తృప్తిగాలేదు నా ఆత్మ!

ఆమెను చేరుకోవాలని, నా చూపులు వెదికాయి సుదూరంగా,
నా హృదయం వెదికింది భారంగా, ఆమె లేదని నాకు దగ్గరగా.

The same night whitens, in the same branches.
We, from that time, we are not the same.

I don't love her, that's certain, but how I loved her.
My voice tried to find the breeze to reach her.

Another's kisses on her, like my kisses.
Her voice, her bright body, infinite eyes.

I don't love her, that's certain, but perhaps I love her.
Love is brief: forgetting lasts so long.

Since, on these nights, I held her in my arms,
my soul is not content to have lost her.

Though this is the last pain she will make me suffer,
and these are the last lines I will write for her.

అదే రాత్రి తెల్లబారింది, అవే శాఖలలో
మనం, ఆ సమయం నుంచి, మనం మనం కాదు.

నేనామెను ప్రేమించలేదు, అది ఖచ్చితం, కాని ఎలా ప్రేమించానో
నా స్వరం ప్రయత్నించింది, ఆమెను దర్శించే గాలిని అందుకోవాలని.

మరొకరి ముద్దులు ఆమెపై, నా ముద్దులలానే,
ఆమె గొంతు, ఆమె కాంతివంతమైన దేహం, అనంత నేత్రాలు.

నేనామెను ప్రేమించలేదు, అది ఖచ్చితం, బహుశా ప్రేమిస్తున్నానేమో,
ప్రేమ క్షణికమైనది, మరపు నిలిచి ఉంటుంది దీర్ఘకాలం.

అందుకని, ఈ రాత్రులలో, ఆమెను నా చేతులలో పొదుముకుంటాను
ఆమెను పోగొట్టుకున్నందుకు నా ఆత్మ లేదు సంతృప్తిగా.

ఇది ఆఖరి బాధ, ఆమె నన్ను బాధపెట్టగలిగింది అయినప్పటికీ,
ఇవి ఆఖరి చరణాలు, నేనామెకోసం వ్రాస్తున్నవి.

✧✧✧✧✧

# From The Book Of Questions

## III.

Tell me, is the rose naked
or is that her only dress?

Why do trees conceal
the splendor of their roots?

Who hears the regrets
of the thieving automobile?

Is there anything in the world sadder
than a train standing in the rain?

✧✧✧✧✧

# 27. సూక్తుల పుస్తకం నుంచి

## III

చెప్పగలవా, గులాబి నగ్నంగా ఉన్నదా
లేక ఆమెకున్న వస్త్రం ఒకటేనా?

ఎందుకు వృక్షాలు దాచుకుంటాయి
తమ వేళ్ల అద్భుత కాంతుల్ని?

దొంగిలించే వాహనం గురించి
విచారించే వారెవరు?

వర్షంలో నిలబడ్డ ట్రెయిన్ కన్నా
విచారకరమైన దేదన్నా ప్రపంచంలో ఉన్నదా?

✧✧✧✧✧

# Gautama Christ

The names of God and especially those of
His representative
Who is called Jesus or Christ according to holy books
and someone's mouth
These names have been used, worn out and left
On the shores of rivers of of human lives
Like the empty shells of a mollusk.
However when we touch these sacred but exhausted
Names, these wounded scattered petals
Which have come out of the oceans of love and fear
Something still remains, a sip of water,
A rainbow footprint that still shimmers in the light.
While the names of God were used
By the best and the worst, by the clean and the dirty
By the white and the black, by bloody murderers
And by victims flaming gold with napalm
While Nixon with his hands
Of Cain blessed those whom he condemned to death,
While fewer and fewer divine footprints were found on
the beach
People began to study colors,
The future of honey, the sign of uranium
They looked with anxiety and hope for the possibilities
Of killing themselves or not killing themselves, of
organizing themselves into a fabric
Of going further on, of breaking through limits
without stopping

## 28. గౌతమ క్రీస్తు

దైవ నామాలు లేక అతడి ప్రవక్తల పేర్లు
జీసస్ లేదా క్రీస్తుగా పవిత్ర గ్రంథాలలోనో, ఎవరి నోటి ద్వారానో,
పేర్లు వాడబడినాయి, వాడగా వాడగా అరిగిపోయినాయి,
మానవ జీవితాల నదీ తీరాలలో
ఖాళీ నత్తగుల్లల్లా,
అయినప్పటికీ, ఎప్పుడైనా మనం ఈ పవిత్రమైన, అలిసిపోయిన
పేర్లు, గాయపడి చెల్లాచెదురైన రేకలు,
ప్రేమ భయం సముద్రాల్లోంచి వచ్చినవి,
కొంత మిగిలే ఉంటాయి, ఓ గుక్కెడు నీళ్లు
కాంతిలో ఇంకా మెరుస్తున్న ఇంద్రధనుస్సు పదముద్రలు,
దేవుడి పేర్లు వినియోగిస్తూ
మంచికో చెడుకో, సన్మార్గులూ, దుర్మార్గులూ
తెల్లవాళ్లూ, నల్లవాళ్లూ, రక్త పిపాసులూ,
నాపాలం మందు మంటలు తగిలి కాలుతున్నవాళ్లూ
నిక్సన్ తన కెయిన్ హస్తాలతో
మరణ శిక్ష విధించి ఆశీర్వదిస్తాడు.
బీచ్ ఇసుక తీరాన దివ్య పదముద్రలు కొద్దికొద్దిగా
తగ్గిపోతున్నాయి.
ప్రజలు వర్ణాల్ని చదువుతున్నారు,
తేనె భవిష్యత్తు, యురేనియం చిహ్నం,
ఉద్వేగం, ఆశలతో చంపుకోవడమా వద్దా అనే
సాధ్యాసాధ్యాలను, లేక ఒకే వస్త్రంగా కలిసి ముందుకుపోదామా
ఎక్కడా ఆగకుండా పరిధులను పగలకొట్టుకుంటూ-

What we came across in these blood thirsty times
With their smoke of burning trash, their dead ashes
As we weren’t able to stop looking
We often stopped to look at the names of God
We lifted them with tenderness because they
  reminded us
Of our ancestors, of the first people,
  those who said the prayers
Those who discovered the hymn that united
  them in misfortune
And now seeing the empty fragments
  which sheltered those
ancient people
We feel those smooth substances,
Worn out and used up by good and by evil.

✧✧✧✧✧

ఈ రక్తదాహ కాలంలో మనకెదురైంది
చెత్తను కాల్చగా వచ్చే పొగ, బూడిదను చూడటం ఆపుకోలేక
మనం చూస్తున్నాం దేవుడి పేర్లవేపు, వాటిని పైకెత్తుతాం ఎందుకంటే
మృదువుగా అవి మన పూర్వీకుల్ని గుర్తుచేస్తాయి, తొలి ప్రజల్ని,
ప్రార్థనల్ని, స్తోత్రాల్ని, దురదృష్టకాలంలో వాళ్లని కలిపి ఉంచిన భావనల్ని,
ఇప్పుడు చూస్తున్నాం వాటి ఖాళీ ముక్కల్ని, శూన్య శకలాల్ని,
అనాది వారికి ఆశ్రయమిచ్చిన వాటిని.
వాటి మృదువైన పదార్థాల్ని, మంచీ, చెడు వాడగా వాడగా
అరిగిపోయిన నామాల్ని!

✧✧✧✧✧

# Gentleman Alone

The young maricones and the horny muchachas,
The big fat widows delirious from insomnia,
The young wives thirty hours' pregnant,
And the hoarse tomcats that cross my garden at night,
Like a collar of palpitating sexual oysters
Surround my solitary home,
Enemies of my soul,
Conspirators in pajamas
Who exchange deep kisses for passwords.
Radiant summer brings out the lovers
In melancholy regiments,
Fat and thin and happy and sad couples;
Under the elegant coconut palms, near the ocean and moon,
There is a continual life of pants and panties,
A hum from the fondling of silk stockings,
And women's breasts that glisten like eyes.
The salary man, after a while,
After the week's tedium, and the novels read in bed at night,
Has decisively fucked his neighbor,
And now takes her to the miserable movies,
Where the heroes are horses or passionate princes,
And he caresses her legs covered with sweet down
With his ardent and sweaty palms that smell like cigarettes.
The night of the hunter and the night of the husband
Come together like bed sheets and bury me,
And the hours after lunch, when the students and priests
are masturbating,

# 29. మర్యాదస్తులకు మాత్రమే

ఆడ మగాళ్లకు, మగ ఆడాళ్లకు
లావుపాటి విధవరాలికి నిద్రపట్టడం లేదు.
ముప్పై గంటలు కడుపుతో ఉన్న యువ సతులకు,
రాత్రిపూట నాతోటలో అరిచే మగపిల్లులకు
శృంగారపు ఆల్చిప్పల మెడపట్టీలా,
నా ఒంటరి ఇంటిచుట్టూ తిరిగేవాళ్లకు,
నా ఆత్మకు శత్రువులకు,
పజమాలలో కుట్ర పన్నేవారికి,
పాస్‌వర్డ్‌కు బదులు గట్టి ముద్దులిచ్చుకునేవాళ్లకు,

ప్రకాశవంతమైన వేసవి కాలం
విచారపు దళాల్లోని ప్రేమికులను తెస్తుంది వెలుగులోకి.
లావూ-సన్న, సంతోషపు-దుఃఖ జంటలకు,
నాజూకైన కొబ్బరి చెట్లకింద, సముద్రానికి చంద్రుడికి దగ్గర,
పాంట్లు, పాంటీల కొనసాగే జీవితముంటుంది.
సిల్కు స్టాకింగ్ స్పర్శల హంకారం,
కళ్లలా మెరిసే స్త్రీల వక్షోజాల రూపాలంకారం;

జీతగాడు, కొంతసేపు తరువాత,
వారపు శ్రమ, రాత్రి పడకమీద చదివిన నవల,
పొరుగింటి పిల్లతో తప్పనిసరి శృంగారం
ఇప్పుడామెను తీసుకువెళ్తాడు ఏదో దరిద్రపుగొట్టు సినిమాకి,
దాంట్లో గుర్రాలు హీరోలు, లేదా ఉద్వేగపు యువరాజులు
అతడు ఆమె స్వేదావృత కాళ్లను తడుముతాడు
తన నమ్మకమైన సిగరెట్ కంపు చెమట చేతులతో,

And the animals mount each other openly,
And the bees smell of blood, and the
 flies buzz cholerically,
And cousins play strange games with cousins,
And doctors glower at the husband of the young patient,
And the early morning in which the professor,
 without a thought,
Pays his conjugal debt and eats breakfast,
And to top it all off, the adulterers, who love
 each other truly
On beds big and tall as ships:
So, eternally,
This twisted and breathing forest crushes me
With gigantic flowers like mouth and teeth
And black roots like fingernails and shoes.

Translated by **Mike Topp**

✧✧✧✧✧

వేటగాడి రాత్రి, భర్త రాత్రి
దుప్పట్లలా వచ్చి నన్ను కప్పిపెడ్తాయి.
మధ్యాహ్నభోజనం తరువాత,
విద్యార్థులు, మతగురువులు హస్తప్రయోగం చేసే సమయాన,
జంతువులు తమ శృంగారాన్ని బహిరంగంగా జరుపుకుంటున్నపుడు
తేనెటీగలు రక్తం వాసన వేస్తాయి, ఈగలు పచ్చగా ముసుర్తాయి.
వరసైన వాళ్లు తమ వరసైన వాళ్లతో వింత సయ్యాటలాడ్తారు.
యువరోగి భర్త వేపు డాక్టర్లు వెలుగుతూ చూస్తారు.
వేకువజామున ప్రొఫెసర్ తన సంసారపు బాకీ తీర్చుకుని
ఏ ఆలోచనాలేని దానిని ముగించి, అల్పాహారం సేవిస్తాడు.
వీటన్నిటి కన్నా మించి వ్యభిచారులు
ఒకరినొకరు నిజంగా ప్రేమించుకునేవాళ్లు
చిన్నా పెద్దా పొడుగాటి ఓడల్లాంటి మంచాలపై
కిందా మీదా పడతారు.
అందుచేత శాశ్వతంగా,
మెలి తిరిగిన శ్వాసించే అరణ్యాలు నన్ను నలిపివేస్తాయి,
పెద్దపెద్ద పుష్పాల్లా, నోరు, పళ్లు ఉండి
నల్లటి వేళ్లు, చేతివేళ్లలా చెప్పుల్లా!

✧✧✧✧✧

## Here I Love You

Here I love you.
In the dark pines the wind disentangles itself.
The moon glows like phosphorous on the vagrant waters.
Days, all one kind, go chasing each other.

The snow unfurls in dancing figures.
A silver gull slips down from the west.
Sometimes a sail. High, high stars.
Oh the black cross of a ship.
Alone.

Sometimes I get up early and even my soul is wet.
Far away the sea sounds and resounds.
This is a port.

Here I love you.
Here I love you and the horizon hides you in vain.
I love you still among these cold things.
Sometimes my kisses go on those heavy vessels
that cross the sea towards no arrival.
I see myself forgotten like those old anchors.

## 30. ఇక్కడ నిన్ను నేను ప్రేమిస్తున్నాను

ఇక్కడ నిన్ను నేను ప్రేమిస్తున్నాను
దట్టమైన పైన్ వృక్షాలలో గాలి తనను తాను విడదీసునే చోటున;
అల్లరిగా తిరిగే జలాలపై చంద్రుడు భాస్వరంలా ప్రకాశిస్తున్నాడు
రోజులు, ఒకేరకంగా, ఒకదానినొకటి వెంటాడుతున్నాయి.

నర్తిస్తున్న బొమ్మల్లా మంచు విడివడుతున్నది
పడమటి నుంచి ఓ సిల్వర్‌గల్ పక్షి జారివస్తున్నది.
ఒక్కోసారి ఓ నౌక, పైన, పై ఎత్తున నక్షత్రాలు
ఓడ పైన నల్లటి శిలువ
ఒంటరిగా,

నేను వేకువజామున త్వరగా మేల్కొన్నపుడు, నా ఆత్మకూడా తడిచే ఉంటుంది.
దూరంగా సముద్రం ధ్వనిస్తూ, ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.
ఇది ఓ రేవు.

ఇక్కడ నిన్ను నేను ప్రేమిస్తున్నాను.
ఇక్కడ నిన్ను నేను ప్రేమిస్తున్నాను, ఆకాశపు అంచు దాస్తున్నది వృధాగా,
ఈ శీతల విషయాల మధ్య కూడా నిన్ను నేను ప్రేమిస్తున్నాను.
కొద్దిసార్లు నా ముద్దులు ప్రయాణిస్తాయి ఆ భారీ నౌకలలో
ఎటూ వెళ్లలేని సముద్రాలు దాటుతున్న వాటిలో,
నన్ను నేను చూస్తున్నాను మరచిపోయిన పాత లంగర్లలా!

The piers sadden when the afternoon moors there.
My life grows tired, hungry to no purpose.
I love what I do not have. You are so far.
My loathing wrestles with the slow twilights.
But night comes and starts to sing to me.

The moon turns its clockwork dream.
The biggest stars look at me with your eyes.
And as I love you, the pines in the wind
want to sing your name with their leaves of wire.

✧✧✧✧✧

మధ్యాహ్నం ఆగినపుడు రేవులు విచారపడతాయి,
నా జీవితం అలసిపోతుంది, ఏ ఉద్దేశం లేని ఆకలి,
నాకు లేని దానిని నేను ప్రేమిస్తాను, నీవు సుదూరంగా ఉన్నావు.
ఈ నెమ్మది సంధ్యా సమయాలతో నా ఏవగింపు కుస్తీ పడుతుంది.
అయితే రాత్రి వస్తుంది, నక్షత్రాలు నాకోసం పాట పాడతాయి.

చంద్రుడు తన పద్ధతిలో కలల్నికంటాడు సమయపాలన చేస్తూ
పెద్దపెద్ద నక్షత్రాలు నీ కళ్లతో నావేపు చూస్తాయి.
నిన్ను ప్రేమిస్తున్నట్లే గాలిలో పైన్ వృక్షాలు
తమ తీగల్లాంటి ఆకులతో నీ పేరును గానం చేస్తాయి.

✧✧✧✧✧

# I Crave Your Mouth, Your Voice, Your Hair

I crave your mouth, your voice, your hair.
Silent and starving, I prowl through the streets.
Bread does not nourish me, dawn disrupts me, all day
I hunt for the liquid measure of your steps.

I hunger for your sleek laugh,
your hands the color of a savage harvest,
hunger for the pale stones of your fingernails,
I want to eat your skin like a whole almond.

I want to eat the sunbeam flaring in your lovely body,
the sovereign nose of your arrogant face,
I want to eat the fleeting shade of your lashes,

and I pace around hungry, sniffing the twilight,
hunting for you, for your hot heart,
like a puma in the barrens of Quitratue.

Translated by **Stephen Tapscott**

# 31. నేను తపిస్తాను నీ నోరు, నీ గొంతు, నీ శిరోజాలకై

దూరంగా వెళ్లిపోకే, ఒక్కరోజైనా సరే, దూరంగా వెళ్లిపోకు,
ఒక్కరోజైనా సరే, ఎందుకంటే నాకు తెలియదు ఎలా చెప్పాలో... రోజు దీర్ఘమైనది
నేను నీ కోసం ఎదురు చూస్తున్నాను, ఓ ఖాళీ స్టేషనులా,
ట్రెయిన్లు అన్నీ ఇంకోచోట ఆపబడి నిద్రపోతున్నాయి.

నన్ను వదిలి వెళ్లిపోకు, ఒక్క గంటైనా సరే, ఎందుకంటే
నా ఉద్వేగం చిన్నిబొట్లుగా కలిసి ప్రవహిస్తుంది ఒక్కసారే
ఇంటికోసం వెదుకుతున్న పొగ ప్రవేశిస్తుంది
నాలో, కోల్పోయిన నా హృదయాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తూ-

ఓహ్, నీ నీడను బీచ్ ఇసుకలో కరిగిపోనీకు,
నీ కనురెప్పలను ఖాళీ దూరంలో రెపరెపలాడనీకు,
ప్రియతమా, ఒక్కక్షణం కూడా నన్ను వదిలిపోకు.

ఎందుకంటే, ఆ ఒక్కక్షణంలో నీవు నిష్క్రమిస్తావు చాలా దూరం,
నేను ఆశ్చర్యంలో ఈ ప్రపంచమంతా వెదుకుతుంటాను
అడుగుతూ- "నీవు తిరిగి వస్తావా? ఇక్కడే నన్ను వదిలేస్తావా, మృత్యువులో!"

✧✧✧✧✧

## I Do Not Love You Except Because I Love You

I do not love you except because I love you;
I go from loving to not loving you,
From waiting to not waiting for you
My heart moves from cold to fire.

I love you only because it's you the one I love;
I hate you deeply, and hating you
Bend to you, and the measure of my changing love for you
Is that I do not see you but love you blindly.

Maybe January light will consume
My heart with its cruel
Ray, stealing my key to true calm.

In this part of the story I am the one who
Dies, the only one, and I will die of love because I love you,
Because I love you, Love, in fire and blood.

✧✧✧✧✧

# 32. నిన్ను నేను ప్రేమించడం లేదు ఎందుకంటే నిన్ను ప్రేమిస్తున్నాను

నిన్ను నేను ప్రేమించడం లేదు ఎందుకంటే నిన్ను ప్రేమిస్తున్నాను గనుక!
నిన్ను ప్రేమించడం నుంచి ప్రేమించకపోవడం వేపు పోతున్నాను.
నిరీక్షించడం నుంచి నిరీక్షించకపోవడం వేపు,
నా హృదయపు శీతలస్థితి నుంచి అగ్నిమంటల వేపు.

నేను నిన్ను ప్రేమిస్తున్నాను ఎందుకంటే నిన్నే నేను ప్రేమిస్తున్నాను.
నిన్ను ద్వేషిస్తాను ఎందుకంటే ద్వేషించడంతో
నేను నీవేపు మొగ్గుతాను, నా మారే ప్రేమ తూనిక చెబుతుంది
నేను నిన్ను చూడడం లేదు, కాని గుడ్డిగా ప్రేమిస్తున్నాను.

జనవరి కాంతి కిరణం, బహుశా
నా హృదయాన్ని కాల్చివేస్తుందేమో క్రూరత్వంతో,
నిజమైన ప్రశాంతతకు నావద్ద ఉన్న తాళం చెవిని దొంగిలించి.

ఈ కథాంశంలో చనిపోయేది నేను,
నేనొక్కడినే, ప్రేమతో చనిపోతాను ఎందుకంటే
నిన్ను నేను ప్రేమిస్తున్నాను, ప్రియతమా, అగ్నిలోనూ, రక్తంలోనూ!

✧✧✧✧✧

## I'M Explaining A Few Things

You are going to ask: and where are the lilacs?
and the poppy-petalled metaphysics?
and the rain repeatedly spattering
its words and drilling them full
of apertures and birds?
I'll tell you all the news.

I lived in a suburb,
a suburb of Madrid, with bells,
and clocks, and trees.

From there you could look out
over Castille's dry face:
a leather ocean.
My house was called
the house of flowers, because in every cranny
geraniums burst: it was
a good-looking house
with its dogs and children.
Remember, Raul?
Eh, Rafel? Federico, do you remember
from under the ground
my balconies on which
the light of June drowned flowers in your mouth?
Brother, my brother!
Everything
loud with big voices, the salt of merchandises,
pile-ups of palpitating bread,
the stalls of my suburb of Arguelles with its statue
like a drained inkwell in a swirl of hake:

## 33. నేను వివరిస్తాను కొన్ని విషయాలను

నీవడగబోతున్నావు, 'ఎక్కడున్నాయి లిలాక్ పుష్పాలు?'
ఏదీ గసగసాల పూలరేకల వేదాంతం? అని.
వర్షం ఏకధాటిగా కురుస్తున్నది పదాల్ని,
వాటినిండా రంధ్రాల్ని పొడుస్తూ, పక్షుల్ని పొడిచినట్లు,
అన్ని వార్తలనూ చెబుతాను నేను నీకు.

నేను నివసిస్తున్నాను నగర శివార్లలో
మాడ్రిడ్ నగరపు శివార్లలో, గంటలు,
గడియారాలు, చెట్లు ఉన్నచోట.

అక్కడ నుంచి నీవు చూడవచ్చు
కాస్టిల్లె ఎండు ముఖాన్ని,
ఓ తోలు సముద్రాన్ని,
నా యింటిని వాళ్లంటారు
'పుష్పగృహమని', ఎందుకంటే ఎక్కడ చూసినా
వికసించిన గెరానియం పూలే!
అది ఎంతో చక్కగా కనిపించే ఇల్లు
కుక్కలు, పిల్లలతో
రావుల్, గుర్తుందా?
హే రాఫెల్, ఫెడెరికొ! గుర్తుందా
నేల అడుగు నుంచి
నా బాల్కనీ జూన్ పూలకాంతి
నీ నోటిపై పడలేదా, సోదరా, నా సోదరా!
ప్రతిదీ
పెద్ద గొంతులతో బిగ్గరగా వినిపిస్తుంది.
వ్యాపారవేతనాలు, రొట్టె స్పందనల గుట్టలు
ఆర్గుయెల్లెస్ శివార్లలోని నా దుకాణాలు,

oil flowed into spoons,
a deep baying
of feet and hands swelled in the streets,
metres, litres, the sharp
measure of life,
stacked-up fish,
the texture of roofs with a cold sun in which
the weather vane falters,
the fine, frenzied ivory of potatoes,
*64 www.PoemHunter.com - The World's Poetry Archive*
wave on wave of tomatoes rolling down the sea.

And one morning all that was burning,
one morning the bonfires
leapt out of the earth
devouring human beings —
and from then on fire,
gunpowder from then on,
and from then on blood.
Bandits with planes and Moors,
bandits with finger-rings and duchesses,
bandits with black friars spattering blessings
came through the sky to kill children
and the blood of children ran through the streets
without fuss, like children's blood.

Jackals that the jackals would despise,
stones that the dry thistle would bite on and spit out,
vipers that the vipers would abominate!

Face to face with you I have seen the blood
of Spain tower like a tide
to drown you in one wave

చేపల సుడిగుండంలో ఖాళీ అయిన సిరాబావిలా విగ్రహం
చెంచాల్లోకి ప్రవహించిన నూనె,
వీధుల్లో ఉబ్బిన కాళ్లూ చేతులు మొరిగే ధ్వనులు
మీటర్లు, లీటర్లు, జీవితపు అల్ప కొలమానాలు,
గుట్టలుగా పోసిన చేపలు,
పై కప్పుల రూపం శీతల సూర్యుడితో
వాతావరణపు తప్పటడుగులు
బంగాళ దుంపల్లా అందంగా కుతకుతలాడే దంతపు జాడలు
అల తరువాత అలల టొమాటోలు సముద్రం మీద ప్రయాణాలు.

ఒక ఉదయం మంటల్లో కాలిపోతున్నదంతా
ఒక ఉదయం చలిమంటలు
నేల నుంచి బయటకు దూకి
మనుషుల్ని ఆరగిస్తాయి.
ఆ తరువాత అగ్ని,
ఆ తరువాత తుపాకి మందు,
ఆ తరువాత రక్తం,
బందిపోటు దొంగలు విమానాలలో, మూర్ జనాలతో కలిసి,
బందిపోటు దొంగలు వేలికి ఉంగరాలు, డచెస్ ప్రియురాళ్లతో,
బందిపోటు దొంగలు ఆశీర్వదించే బ్లాక్ ఫ్రయర్లతో,
ఆకాశం నుంచి దిగి పిల్లల్ని చంపుతారు,
వీధుల్నిండా పిల్లల రక్తం ప్రవహిస్తుంది, ఎటువంటి
గొడవా లేకుండా, ఎందుకంటే పిల్లల రక్తం కదా అది.

గుంటనక్కల్ని గుంటనక్కలు ద్వేషిస్తాయి,
ఎండిన ముళ్లు రాళ్లను కొరికి ఉమ్ముతాయి,
పొడపాములు పొడపాముల్ని ద్వేషిస్తాయి.

మన కళ్ల ఎదుట నీతో కలిసి నేను చూసాను రక్తాన్ని
స్పెయిన్ టవర్‌లో ఒక అలగా,
ఒక పెద్ద తరంగంలో నిన్ను ముంచి వేయడం,

of pride and knives!
Treacherous
generals:
see my dead house,
look at broken Spain :
from every house burning metal flows
instead of flowers,
from every socket of Spain
Spain emerges
and from every dead child a rifle with eyes,
and from every crime bullets are born
which will one day find
the bull’s eye of your hearts.

And you’ll ask: why doesn’t his poetry
speak of dreams and leaves
and the great volcanoes of his native land?

Come and see the blood in the streets.
Come and see
The blood in the streets.
Come and see the blood
In the streets!

✧✧✧✧✧

గర్వం, కత్తులు కలిసిన అల.
వంచనాపరులు
జనరల్స్
నా చచ్చిన ఇంటిని చూస్తారు,
ముక్కలైన స్పెయిన్‌నూ
ప్రతి ఇంటినుంచీ కాలుతున్న లోహం ప్రవహిస్తుంది,
పూలకు బదులు
ప్రతి స్పెయిన్ సాకెట్ నుంచి
స్పెయిన్ పుడుతుంది
ప్రతి మృత వీరకుమారుడి నుంచి ఓ కళ్లున్న తుపాకి
ప్రతి నేరం నుంచి ఓ బుల్లెట్టు పుడతాయి.
ఏదో ఒకరోజు
నీ హృదయపు మధ్య నుంచి దూసుకుపోతాయి.

నీవడగవచ్చు, ఎందుకితడి కవిత్వం
తనదేశపు కలల గురించి, ఆకుల గురించి,
అగ్ని పర్వతాల గురించి మాట్లాడదని?

రా, వీధుల్లో ప్రవహించే రక్తాన్ని చూడు.
రా, వచ్చి చూడు.
రక్తం ప్రవహిస్తున్న వీధులను,
వీధుల్లో రక్తాన్ని!

✧✧✧✧✧

# I Like You Calm, As If You Were Absent

I like you calm, as if you were absent,
and you hear me far-off, and my voice does not touch you.
It seems that your eyelids have taken to flying:
it seems that a kiss has sealed up your mouth.
Since all these things are filled with my spirit,
you come from things, filled with my spirit.
You appear as my soul, as the butterfly's dreaming,
and you appear as Sadness's word.
I like you calm, as if you were distant,
you are a moaning, a butterfly's cooing.
You hear me far-off, my voice does not reach you.
Let me be calmed, then, calmed by your silence.
Let me commune, then, commune with your silence,
clear as a light, and pure as a ring.
You are like night, calmed, constellated.
Your silence is star-like, as distant, as true.
I like you calm, as if you were absent:
distant and saddened, as if you were dead.
One word at that moment, a smile, is sufficient.
And I thrill, then, I thrill: that it cannot be so.

✧✧✧✧✧

# 34. నీవు లేనట్లు ఉండే నీ ప్రశాంతతను ఇష్టపడతాను నేను

నీవు లేనట్లు ఉండే నీ ప్రశాంతత అంటే నాకిష్టం.
దూరం నుంచే నన్ను నీవు వింటావు, నా గొంతు నిన్ను స్పృశించదు,
నీ కనురెప్పలు ఎగుర్తున్నట్లు నా కనిపిస్తాయి,
నీ నోటిని ఏదో ముద్దు మూసివేసినట్లు-
నీవు ఆవిర్భవిస్తావు, నా ఆత్మతో నిండి,
నా ఆత్మగా కనిపిస్తావు, సీతాకోకచిలుక స్వప్నంలా
నీవు కనిపిస్తావు విచారపు పదంగా,

నీ ప్రశాంతత నాకిష్టం, ఎక్కడో సుదూరాన ఉన్నట్లు,
నీవు మూలుగుతున్నావు సీతాకోకచిలుక కూతలా
దూరంనుంచే నన్ను నీవు వింటావు, నా గొంతు నిన్ను స్పృశించదు.
నన్ను కూడా ప్రశాంతంగా ఉండనివ్వు, నీ నిశ్శబ్దంతో ప్రశాంతంగా,
నన్ను సంభాషించనివ్వు, నీ నిశ్శబ్దంతో సంభాషణగా,
కాంతిలా స్పష్టంగా, ఉంగరంలా స్వచ్ఛంగా,
రాత్రిలా, ప్రశాంతంగా, నక్షత్రరాశుల సహితంగా, నీతో!
నీ నిశ్శబ్దం ఓ నక్షత్రం, దూరమైనా, సత్యం అది.

నీవు లేనట్లు ఉండే నీ ప్రశాంతత నాకిష్టం,
దూరంగా, విచారాన్ని కలబోసి, నీవు మృతి చెందినట్లుండేది,
ఆ క్షణాన ఒక్కమాట, ఒక్క చిరునవ్వు చాలు,
నేను సంబరపడతాను, సంబరపడతాను, అది అలా కాలేదని!

✧✧✧✧✧

# I Remember You As You Were

I remember you as you were in the last autumn.
You were the grey beret and the still heart.
In your eyes the flames of the twilight fought on.
And the leaves fell in the water of your soul.

Clasping my arms like a climbing plant
the leaves garnered your voice, that was slow and at peace.
Bonfire of awe in which my thirst was burning.
Sweet blue hyacinth twisted over my soul.

I feel your eyes traveling, and the autumn is far off:
Grey beret, voice of a bird, heart like a house
Towards which my deep longings migrated
And my kisses fell, happy as embers.

Sky from a ship. Field from the hills:
Your memory is made of light, of smoke, of a still pond!
Beyond your eyes, farther on, the evenings were blazing.
Dry autumn leaves revolved in your soul.

✧✧✧✧✧

## 35. నీవు అప్పుడున్నది నాకు ఇప్పుడు జ్ఞాపకం

మొన్నటి ఆకురాలు కాలంలో నీ రూపం నాకు గుర్తున్నది
నల్లటి బెరెట్–టోపి, ఆగిన హృదయం.
నీ కళ్లలో పోరాటపు సంధ్యాకాంతుల అగ్నిజ్వాలలు,
నీ నేలపైన నీళ్లలో పడినాయి ఆ ఆకులు.

పాకే మొక్కలా నా చేతులు పట్టుకుని
ఆకులు నీ గొంతును అలంకరించాయి, నెమ్మదిగా, శాంతంగా,
ఆశ్చర్యపు చలిమంటలో నా దాహం మండుతున్నది.
తియ్యని నీలి హయాసింథ్ పూలు నా ఆత్మను మెలి తిప్పుతున్నాయి.

ప్రయాణించే నీ కళ్లను నేను స్పృశించాను, ఆకురాలు కాలం ఇంకా దూరమే!
నల్లటి టోపీ, పక్షి గొంతు, ఇల్లు లాంటి హృదయం
నా నిగూఢమైన నిరీక్షణలు అటు వలసపోయాయి
నా ముద్దులు రాలిపడ్డాయి, మండే బొగ్గుల్లా సంతోషంగా,

ఓడ నుంచి ఆకాశం, కొండల నుంచి పొలాలు,
నీ జ్ఞాపకం నిర్మించబడుతుంది, వెలుగు, పొగ, నిశ్చల సరస్సుతో!
నీ కళ్లకు ఆవల, దూరంగా, జ్వలిస్తున్నవి సాయంకాలాలు
ఎండిన ఆకురాలు కాలపు ఆకులు నీ ఆత్మలో ప్రదక్షిణాలు చేస్తున్నాయి.

✧✧✧✧✧

## If You Forget Me

I want you to know
one thing.

You know how this is:
if I look
at the crystal moon, at the red branch
of the slow autumn at my window,
if I touch
near the fire
the impalpable ash
or the wrinkled body of the log,
everything carries me to you,
as if everything that exists,
aromas, light, metals,
were little boats
that sail
toward those isles of yours that wait for me.

Well, now,
if little by little you stop loving me
I shall stop loving you little by little.

If suddenly
you forget me
do not look for me,
for I shall already have forgotten you.

# 36. నీవు నన్ను మరచిపోతే

నీవొక విషయం
తెలుసుకోవాలి!

ఇదేమిటో నీకు తెలుసు.
నేను
స్ఫటిక చంద్రుడి వేపు చూస్తాను,
నెమ్మదైన ఆకురాలు కాలపు ఎర్రటి శాఖను
నా కిటికీ లోంచి స్పృశిస్తూ

నేను గనుక
చలిమంట వద్ద
తడమలేని బూడిదను స్పృశిస్తే
లేదా, ముడతలు పడిన దుంగ దేహాన్ని
ప్రతిదీ నన్ను నీ దగ్గరకు తీసుకు వస్తుంది.
వాసనలు, వెలుగు, లోహాలు,
అవన్నీ చిన్ని పడవలో ప్రయాణిస్తాయి.
నా కోసం ఎదురు చూసే నీ చిన్ని ద్వీపాల వేపు.

సరే, ఇప్పుడు,
కొద్దికొద్దిగా నన్ను ప్రేమించడం మాను.
నేనూ మానేస్తాను నిన్ను ప్రేమించడం కొద్దికొద్దిగా.
అకస్మాత్తుగా
నీవు నన్ను మరచిపోతే
నాకోసం చూడకు,
ఎందుకంటే నిన్ను నేను అప్పటికే మరచిపోయాను.
నీవు దీనిని పెద్ద పిచ్చి అనుకోవచ్చు,

If you think it long and mad,
the wind of banners
that passes through my life,
and you decide
to leave me at the shore
of the heart where I have roots,
remember
that on that day,
at that hour,
I shall lift my arms
and my roots will set off
to seek another land.

But
if each day,
each hour,
you feel that you are destined for me
with implacable sweetness,
if each day a flower
climbs up to your lips to seek me,
ah my love, ah my own,
in me all that fire is repeated,
in me nothing is extinguished or forgotten,
my love feeds on your love, beloved,
and as long as you live it will be in your arms
without leaving mine.

✧✧✧✧✧

గాలికేతనాలు ఎన్నో
నా జీవితం గుండా పోయినాయి.
నీవు నిర్ణయించుకోవచ్చు
నన్ను తీరం దగ్గర వదిలేసేందుకు
ఆ తీరపు హృదయంలో నా మూలాలు దాగున్నవి.
గుర్తుంచుకో,
ఆరోజు
ఆ గంటలో
నా చేతులు పైకెత్తుతాను
నా వేళ్లు బయల్దేరుతాయి
మరో దేశం పోవడానికి.

అయితే
ప్రతిరోజూ
ప్రతిగంటా
నీవనుకుంటావు నీవు నాకోసం నిర్దేశింపబడినావని,
అడ్డుకట్ట వేయలేని మధురిమతో,
ప్రతిరోజూ ఒక పుష్పం
నీ పెదాల నధిరోహిస్తుంది నన్ను వెదుకుతూ,
హే నా ప్రియతమా! హే నా స్వంతమా!
నాలో ఈ అగ్ని మరల జ్వలిస్తున్నది
నాలో ఏదీ అరిపోలేదు, మరపుకు రాలేదు.
నా ప్రేమ నీ ప్రేమలో బతుకుతుంది, ప్రియతమా,
నీవు జీవించి ఉన్నంత కాలమూ అది నీ చేతుల్లోనే జీవిస్తుంది
నన్ను వదిలి వెళ్లకుండా!

✧✧✧✧✧

# In My Sky At Twilight

In my sky at twilight you are like a cloud
and your form and colour are the way I love them.
You are mine, mine, woman with sweet lips
and in your life my infinite dreams live.

The lamp of my soul dyes your feet,
the sour wine is sweeter on your lips,
oh reaper of my evening song,
how solitary dreams believe you to be mine!

You are mine, mine, I go shouting it to the afternoon's
wind, and the wind hauls on my widowed voice.
Huntress of the depth of my eyes, your plunder
stills your nocturnal regard as though it were water.

You are taken in the net of my music, my love,
and my nets of music are wide as the sky.
My soul is born on the shore of your eyes of mourning.
In your eyes of mourning the land of dreams begin.

✧✧✧✧✧

## 37. సంధ్యా సమయాన నా ఆకాశంలో

సంధ్యా సమయాన నా ఆకాశంలో నీవొక మేఘానివి
నీ రంగు, రూపు నాకు నచ్చినట్లుంటాయి,
నీవు నా దానివి, నా దానివి, మధురాధర జవ్వనీ!
నీ జీవితంలో నివసిస్తాయి నా అనంత స్వప్నాలు.

నా ఆత్మదీపం నీ పాదాలకు పారాణి పూస్తుంది
పులిసిన మధువు నీ అధరాలపై తియ్యనవుతుంది.
ఓ నా సాయంకాలపు పాటను ఇచ్చేదానా!
ఒంటరి స్వప్నాలు నమ్ముతాయి నీవు నా దానివని!

నీవు నా దానివి, నా దానివి, నేను అరుస్తూ పోతాను,
మధ్యాహ్నపు గాలికి, నా వదిలేసిన గొంతుపై వీస్తున్నది గాలి
నా కనుల లోతును వేటాడే ప్రియురాలా! నీ దోపిడీ సొమ్ము
నిశ్చల నీటిలా, నిలకడ రాత్రిగా నిలిచి ఉన్నది.

నా గానపు వలలో నీవు బంధించబడినావు, ప్రియతమా!
నా వలల సంగీతం ఆకాశమంత విశాలమైనది.
నీ కనుల సంతాపపు తీరాన నా ఆత్మ జన్మించినది.
నీ కనుల సంతాపంలోనే నా స్వప్నలోకం మొదలవుతుంది.

✧✧✧✧✧

## In You The Earth

Little
rose,
roselet,
at times,
tiny and naked,
it seems
as though you would fit
in one of my hands,
as though I’ll clasp you like this
and carry you to my mouth,
but
suddenly
my feet touch your feet and my mouth your lips:
you have grown,
your shoulders rise like two hills,
your breasts wander over my breast,
my arm scarcely manages to encircle the thin
new-moon line of your waist:
in love you loosened yourself like sea water:
I can scarcely measure the sky’s most spacious eyes
and I lean down to your mouth to kiss the earth.

✧✧✧✧✧

# 38. నీలో ఈ నేల

చిన్ని గులాబీ,
బటన్ గులాబి
ఒక్కోసారి,
చిన్నగా, నగ్నంగా,
ఒక్కోసారి అనిపిస్తుంది
నీవు సరిగా నా చేతుల్లో
ఇమిడేంత ఉన్నావని.
కాని
అకస్మాత్తుగా స్పృశిస్తాయి
నా పాదాలు నీ పాదాలను, నా నోరు నీ పెదాలను,
నీవు పెద్దవైనావు
నీ భుజాలు రెండు గుట్టలుగా రూపొందినవి.
నీ వక్షోజాలు నా రొమ్ముపై తారాడుతున్నవి
నా చేతులు నీ చంద్రవంక నడుమును
చుట్టేంతగా పెనవేస్తున్నవి.
ప్రేమలో నీవు సముద్రపు నీరులా వదులవుతున్నావు
నేను ఆకాశపు విశాల నేత్రాలను కొలవలేకున్నాను.
నీ నోటి వేపు వంగి నేలను ముద్దాడుతాను.

✧✧✧✧✧

## It's Good To Feel You Are Close To Me

It's good to feel you are close to me in the night, love,
invisible in your sleep, intently nocturnal,
while I untangle my worries
as if they were twisted nets.

Withdrawn, your heart sails through dream,
but your body, relinquished so, breathes
seeking me without seeing me perfecting my dream
like a plant that seeds itself in the dark.

Rising, you will be that other, alive in the dawn,
but from the frontiers lost in the night,
from the presence and the absence where
                                        we meet ourselves,

something remains, drawing us into the light of life
as if the sign of the shadows had sealed
its secret creatures with flame.

✧✧✧✧✧

# 39. నీవు నాకు దగ్గర అనుకోవడం ఎంతో చక్కగా ఉంటుంది

రాత్రి నీవు నాకు దగ్గర అనుకోవడం ఎంతో చక్కగా ఉన్నది.
నీ నిద్రలో కానరావు, గాఢంగా రాత్రివి నీవు.
నేను నా ఆందోళనలను విడదీస్తున్నానప్పుడు,
అవి వలల చిక్కుముడులుగా ఉన్నపుడు,

వదిలేయబడగా, నీ హృదయం స్వప్నం గుండా పయనిస్తుంది.
కాని, నీ శరీరం, సన్యసించినట్లు, శ్వాసిస్తుంది
నాకోసం వెదుకుతూ, నన్ను చూడకుండానే, నా స్వప్నాన్ని
పరిపూర్ణం చేస్తూ, చీకటిలో విత్తనాలు జల్లే మొక్కలా!

లేవగానే, నీవు మరొకరివి, సంధ్యాసమయంలో జీవించి,
రాత్రి కోల్పోయిన సరిహద్దులలో
మనం కలుసుకున్న ఉండీ, లేనట్లుండే ప్రదేశాలలో.

కొంత మిగుల్తుంది, మనల్ని జీవితపు వెలుగులోకి తీసుకుపోతుంది.
ఏదో నీడల ముద్ర రహస్యజీవులను
జ్వాలతో సీలు వేసిందని.

✧✧✧✧✧

## La Reina (And Translation)

The Queen
I have named you queen.
There are taller than you, taller.
There are purer than you, purer.
There are lovelier than you, lovelier.
But you are the queen.

When you go through the streets
No one recognizes you.
No one sees your crystal crown, no one looks
At the carpet of red gold
That you tread as you pass,
The nonexistent carpet.

And when you appear
All the rivers sound
In my body, bells
Shake the sky,
And a hymn fills the world.

Only you and I,
Only you and I, my love,
Listen to me.

✧✧✧✧✧

# 40. మహరాణి

మహరాణీ!
నిన్ను నేను రాణిగా పేరు పెట్టాను.
నీకన్నా పొడుగైన వాళ్లున్నారు, పొడగరులు,
నీకన్నా స్వచ్ఛమైన వాళ్లున్నారు, స్వచ్ఛ చరిత్రులు.
నీకన్నా అందమైన వాళ్లున్నారు, అందగాళ్లు,
కాని నీవు రాణివి.

నీవు వీధుల వెంట వెళ్తుంటే
ఎవరూ గుర్తు పట్టరు!
నీ స్ఫటిక కిరీటాన్ని చూడరెవరూ,
నీ ఎర్రబంగారు తివాచీని గమనించరు!
నీవు అలా నడుస్తున్నపుడు,
అక్కడ లేని తివాచీపై,

నీవు కనిపించినప్పుడు
నదులన్నీ ధ్వనిస్తాయి.
నా దేహంలో, గంటలు
ఆకాశాన్ని వణికిస్తాయి,
ఒక స్తోత్రం నింపుతుంది నింగిని!

నీవూ నేనూ,
నీవు నేనూ మాత్రమే, ప్రియతమా!
నా మాట విను!

✧✧✧✧✧

## Leaning Into The Afternoons

Leaning into the afternoons I cast my sad nets
towards your oceanic eyes.

There in the highest blaze my solitude lengthens and flames,
its arms turning like a drowning man's.

I send out red signals across your absent eyes
that smell like the sea or the beach by a lighthouse.

You keep only darkness, my distant female,
from your regard sometimes the coast of dread
emerges.

Leaning into the afternoons I fling my sad nets
to that sea that is thrashed by your oceanic eyes.

The birds of night peck at the first stars
that flash like my soul when I love you.

The night gallops on its shadowy mare
shedding blue tassels over the land.

✧✧✧✧✧

# 41. మధ్యాహ్నలలోకి ఆనుకుని

మధ్యాహ్నలలోకి ఆనుకుని నేను విసిరాను,
నా విచారపు వలను, జలధి కనులవేపు.

అక్కడ ఆ ఎత్తైన జ్వాలలో నా ఒంటరితనం దీర్ఘమై మండుతున్నది
దాని చేతులు మునిగిపోతున్న వాడిచేతుల్లా తిరుగుతున్నవి.

నీ కానరాని కనుల వేపు నేను ఎర్రటి సంకేతాలు పంపుతున్నాను.
అవి సముద్రంలా లేక తీరాన ఉన్న బీచ్ హవుస్‌లా వాసన వేస్తున్నవి.

నీవు చీకటిని మాత్రమే ఉంచుకున్నావు, నా సుదూర ప్రియతమా,
నీ గౌరవం నుంచి ఒక్కోసారి భీకర తీరం వెలువడ్తుంది.

మధ్యాహ్నల లోకి ఆనుకుని నేను విసిరాను నా విచారపు వలను
నీ సముద్రపు కనులపై ఓడించబడిన జలధివేపు.

రాత్రి పక్షులు తొలి నక్షత్రాలను పొడుస్తున్నాయి,
అవి మెరుస్తున్నాయి నిన్ను ప్రేమించినప్పుడు నా ఆత్మలా!

రాత్రి వడివడిగా స్వారీ చేస్తున్నది తన నీడ గుర్రం మీద,
నేల మీద నీలి శిరోజాలను రాలుస్తూ!

✧✧✧✧✧

## Leave Me A Place Underground

Leave me a place underground, a labyrinth,
where I can go, when I wish to turn,
without eyes, without touch,
in the void, to dumb stone,
or the finger of shadow.

I know that you cannot, no one, no thing
can deliver up that place, or that path,
but what can I do with my pitiful passions,
if they are no use, on the surface
of everyday life,
if I cannot look to survive,
except by dying, going beyond, entering
into the state, metallic and slumbering,
of primeval flame?

✧✧✧✧✧

# 42. భూగర్భాన నాకు వదిలిపెట్టు కొంత స్థలాన్ని

భూగర్భాన వదిలిపెట్టు నాకు కొంత స్థలాన్ని, ఒక మాళిగను,
నేను వెళ్లడానికి, నేను వెళదామనుకున్నపుడు,
కళ్లు లేకుండా, స్పర్శ లేకుండా,
శూన్యంలోకి, మూగ శిలలోకి,
లేదా నీడ అంగుళిలోకి.

నాకు తెలుసు నీవు రాలేవు, ఎవరూ రారు, ఏదీ
ఆ చోటుకు రాదు, ఆ దారి వెంబడి కూడా,
మరి నేనేం చేయను నా జాలిగొలిపే ఉద్వేగాలతో,
వాటి వలన ఉపయోగం లేకపోతే, దైనందిన
జీవితపు ఉపరితలం మీద,
నేను బతకడానికి చూసుకోకపోతే
చస్తే తప్ప, ఆవలకు దూరంగా, ఆ
లోహపు నిద్రాస్థితి,
ఆ అనాది జ్వాలలా!

✧✧✧✧✧

## Lost In The Forest

Lost in the forest, I broke off a dark twig
and lifted its whisper to my thirsty lips:
maybe it was the voice of the rain crying,
a cracked bell, or a torn heart.

Something from far off it seemed
deep and secret to me, hidden by the earth,
a shout muffled by huge autumns,
by the moist half-open darkness of the leaves.

Wakening from the dreaming forest there, the hazel-sprig
sang under my tongue, its drifting fragrance
climbed up through my conscious mind

as if suddenly the roots I had left behind
cried out to me, the land I had lost with my childhood—
and I stopped, wounded by the wandering scent.

✧✧✧✧✧

# 43. అడవిలో దారి తప్పడం

అడవిలో దారితప్పి, నేను విరగగొట్టానో నల్లటి కొమ్మను.
దాని గుసగుస నా పెదాలకు వినపడేలా పైకి ఎత్తాను.
అది వర్షం దుఃఖిస్తున్న స్వరం కావచ్చు,
నెర్రెలు పడిన గంట లేదా పగిలిన హృదయం కావచ్చు

దూరం నుంచి అనిపిస్తున్నది,
నిగూఢ రహస్యంలా, భూమితో దాచబడి,
పెద్ద ఆకురాలు కాలాలచే అణచబడిన కేకలా,
తడిచి సగం తెరుచుకున్న ఆకుల చీకటిలా.

కలలు కనే అరణ్యం నుంచి మేలుకుని, హాజెల్ మొగ్గ
నా నాలుక కింద పాడుతున్నది; దాని వ్యాపించే సుగంధం
నా మేలుకున్న మనసు ద్వారా ఊర్ధ్వగామి అవుతున్నది.

ఏదో అకస్మాత్తుగా నా మూలాల్ని నేను వదిలినట్లు
నా బాల్యంతో పాటు నేను కోల్పోయింది, నా కోసం అరుస్తున్నది.
నేను ఆగాను, ఆ సంచరిస్తున్న సుగంధంతో గాయపడి.

✧✧✧✧✧

# Love

What's wrong with you, with us,
what's happening to us?
Ah our love is a harsh cord
that binds us wounding us
and if we want
to leave our wound,
to separate,
it makes a new knot for us and condemns us
to drain our blood and burn together.

What's wrong with you? I look at you
and I find nothing in you but two eyes
like all eyes, a mouth
lost among a thousand mouths that I have kissed, more beautiful,
a body just like those that have slipped
beneath my body without leaving any memory.

And how empty you went through the world
like a wheat-colored jar
without air, without sound, without substance!
I vainly sought in you
depth for my arms
that dig, without cease, beneath the earth:
beneath your skin, beneath your eyes,
nothing,
beneath your double breast scarcely
raised
a current of crystalline order
that does not know why it flows singing.
Why, why, why,
my love, why?

✧✧✧✧✧

# 44. ప్రేమ

ఏమైంది నీకు, మనకు,
ఏమవుతుంది మనకు?
ఆహా, మన ప్రేమ గట్టితాడై
మనల్ని కట్టి గాయపరుస్తున్నది,
మనం మన గాయాన్ని వదిలివెళ్లి,
విడిపోదామనుకున్నా,
అది మనకు కొత్తముడి వేస్తున్నది, అది మన రక్తాన్ని
తోడివేస్తూ కలిసి కాలిపోయేలా శిక్షింపబడ్తున్నది

ఏమైంది నీకు? నేను నిన్ను చూస్తున్నాను
నీలో నాకేమీ కనిపించడం లేదు, నీ రెండు కళ్లు మినహా,
అన్ని కనులలానే, ఓ నోరు,
నేను ముద్దాడిన వేయి నోళ్లలో మాయమైంది, చాలా అందంగా,
జారిపోయిన దేహాల్లానే ఓ దేహం,
నా శరీరం కింద ఏ జ్ఞాపకాన్నీ వదలకుండా.

ఎంత శూన్యంగా నీవు వెళ్లిపోయావు ఈ ప్రపంచంలోంచి
గోధుమరంగు పింగాణీ జాడీలా,
గాలి లేక, శబ్దం లేక, పదార్థం లేక!
నేను వ్యర్థంగా వెదికాను నేను,
తవ్వే నా చేతుల లోతులో,
ఆగకుండా, నేలకు దిగువ.
నీ చర్మం కింద, నీ కనుల కింద,
ఏమీలేదు,
నీ రెండు ఎగసిన వక్షోజాల దిగువన
ఓ స్ఫటిక ప్రవాహం
ఎందుకలా పాడుతూ ప్రవహిస్తున్నదో తెలియదు
ఎందుకు, ఎందుకు, ఎందుకు

నా ప్రియతమా, ఎందుకు?

✧✧✧✧✧

## Love, We'Re Going Home Now

Love, we're going home now,
Where the vines clamber over the trellis:
Even before you, the summer will arrive,
On its honeysuckle feet, in your bedroom.

Our nomadic kisses wandered over all the world:
Armenia, dollop of disinterred honey:
Ceylon, green dove: and the YangTse with its old
Old patience, dividing the day from the night.

And now, dearest, we return, across the crackling sea
Like two blind birds to their wall,
To their nest in a distant spring:

Because love cannot always fly without resting,
Our lives return to the wall, to the rocks of the sea:
Our kisses head back home where they belong.

✧✧✧✧✧

## 45. ప్రేమా, మనం ఇంటికి వెళ్దామిప్పుడు

ప్రేమా, మనం ఇంటికి వెళ్దామిప్పుడు,
పందిళ్ల మీద తీగెలు గాఢంగా అల్లుకున్న చోటుకు,
నీకన్నా ముందే, వేసవి వస్తుందక్కడకు,
తన హనీసకిల్ పుష్పాల మీద, నీ పడకగదిలోకి.

మన సంచారముద్దులు ప్రపంచాన్ని చుట్టివచ్చాయి.
ఆర్మీనియా, తవ్వి తీసిన తేనె గుళికవు నీవు
సిలోన్, హరిత పావురమా, యాంగ్ట్జి సహనం,
వెనకటి సహనం, రాత్రి నుంచి పగటిని వేరు చేస్తూ.

ఇప్పుడు, ప్రియతమా, మనం తిరిగి వద్దాం, పగుల్తున్న
సముద్రాన్ని దాటి, రెండు గుడ్డి పక్షులు గోడమీదికి వస్తున్నట్లు
ఓ సుదూర వసంతంలో తమ గూటికి,

ఎందుకంటే ప్రేమ ఎగరలేదు విశ్రాంతి తీసుకోకుండా,
మన జీవితాలు గోడకు తిరిగివస్తాయి, సముద్రపు శిలలకు,
మన ముద్దులు ఇంటికి మరలుతాయి, వాటి స్వంత గూటికి.

✧✧✧✧✧

# Lovely One

Lovely one,
Just as on the cool stone
Of the spring, the water
Opens a wide flash of foam,
So is the smile of your face,
Lovely one.

Lovely one,
With delicate hands and slender feet
Like a silver pony,
Walking, flower of the world,
Thus I see you,
Lovely one.

Lovely one,
With a nest of copper entangled
On your head, a nest
The coloUr of dark honey
Where my heart burns and rests,
Lovely one.

Lovely one,
Your eyes are too big for your face,
Your eyes are too big for the earth.

There are countries, there are rivers,
In your eyes,
My country is your eyes,

# 46. అందమైన దానా!

అందమైనదానా!
నీటి ఊట దగ్గర
నిశ్చలమై ఉన్న చల్లని రాళ్లలా,
నీరు విరజిమ్ముతున్నది నురగ మెరుపును
అలాగే నీ వదనంలోని ఆ చిరునవ్వు
ఓ అందమైన దానా!

అందమైన దానా!
మృదువైన చేతులు సన్నని పాదాలతో
వెండిగుర్రంలా
నడుస్తూ, ప్రపంచ పుష్పమా
అలా నిన్ను చూస్తాను
ఓ అందమైన దానా!

అందమైన దానా!
రాగి తీగల శిరోజాల గూడు
నీ శిరస్సుపై
చిక్కటి తేనెరంగు గూడు
ఎక్కడైతే నా హృదయం రగుల్తూ విశ్రాంతి తీసుకుంటుందో
అక్కడ ఓ అందమైన దానా!

అందమైనదానా
నీ కనులు నీ ముఖానికి కావాల్సిన దానికన్నా పెద్దవి.
నీ కనులు ఈ భూమికి చాలా పెద్దవి
అక్కడ దేశాలు, నదులు ఉన్నాయి
నీ కనులలో

I walk through them,
They light the world
Through which I walk,
Lovely one.

Lovely one,
Your breasts are like two loaves made
Of grainy earth and golden moon,
Lovely one.

Lovely one,
Your waist,
My arm shaped it like a river when
It flowed a thousand years through your sweet body,
Lovely one.

Lovely one,
There is nothing like your hips,
Perhaps earth has
In some hidden place
The curve and the fragrance of your body,
Perhaps in some place,
Lovely one.

Lovely one, my lovely one,
Your voice, your skin, your nails,
Lovely one, my lovely one,
Your being, your light, your shadow,
Lovely one,
All that is mine, lovely one,

నా దేశం నీ కళ్లు
వాటిలో నేను నడిచివెళ్తాను.
అవి ప్రపంచానికి వెలుగునిస్తాయి.
ఆ కాంతిలో నేను నడిచివెళ్తాను
ఓ అందమైన దానా!

అందమైన దానా
    నీ వక్షోజాలు నేల రేణువులు, బంగరు చంద్రుడితో
    కలిపి చేయబడిన రెండు రొట్టెముక్కలు
    ఓ అందమైన దానా!

అందమైన దానా!
    నీ నడుమును
    నా చేయి ఓ నదిగా రూపు మార్చింది
    అది వేయి సంవత్సరాలు నీ తియ్యటి దేహంలో ప్రవహించింది
    ఓ అందమైన దానా!

అందమైన దానా!
    నీ పిరుదుల లాంటివేవీ లేవు
    బహుశా భూమి
    ఓ రహస్య ప్రదేశంలో
    నీ వంపుసొంపులను పరిమళాలను దాచి ఉంటుంది
    ఇక్కడే ఎక్కడో
    ఓ అందమైన దానా!

అందమైన దానా! నా అందమైన దానా!
    నీ స్వరం, నీ చర్మం, నీ వేళ్లు
    అందమైన దానా, నా అందమైన దానా!
    నీవు, నీ వెలుగు, నీ నీడ

All that is mine, my dear,
When you walk or rest,
When you sing or sleep,
When you suffer or dream,
Always,
When you are near or far,
Always,
You are mine, my lovely one,
Always.

✧✧✧✧✧

అందమైన దానా!
అంతా నాదే, అందమైన దానా!
అంతానాదే ప్రియమైన చినదానా!
నీవు నడుస్తున్నా, విశ్రాంతి తీసుకున్నా,
పాడుతున్నా, నిద్రపోతున్నా,
బాధపడ్తున్నా, కలగంటున్నా,
ఎల్లప్పుడూ
దగ్గరగా ఉన్నా, దూరంగా ఉన్నా
ఎల్లప్పుడూ
నీవు నా దానివి, నా అందమైన దానా!
ఎప్పటికీ!

✧✧✧✧✧

# Luminous Mind, Bright Devil

Luminous mind, bright devil
of absolute clusterings, of upright noon—:
here we are at last, alone, without loneliness,
far from the savage city's delirium.

Just as a pure line describes the dove's curve,
as the fire honors and nourishes peace,
so you and I made this heavenly outcome.
The mind and love live naked in this house.

Furious dreams, rivers of bitter certainty,
decisions harder than the dreams of a hammer
flowed into the lovers' double cup,

until those twins were lifted into balance
on the scale: the mind and love, like two wings.
—So this transparency was built.

✧✧✧✧✧

# 47. ప్రకాశించే మనసు, తెలివైన డెవిల్

ఓ ప్రకాశించే మనసా, నీవు తెలివైన డెవిల్‌వి,
మిట్టమధ్యాహ్నపు పూర్తి కాంతి గుచ్ఛానివి,
కనీసం ఇక్కడ ఒంటరితనం లేకుండా ఉన్నాం.
రాక్షస నగరపు ఉన్మాదానికి దూరంగా మనం.

పావురపు వంపును స్వచ్ఛమైన రేఖ వర్ణించినట్లు
అగ్ని గౌరవించి, శాంతిని పోషించినట్లు
నీవు నేను కలిసి ఈ దివ్య ఫలితాన్ని సాధించాము
ఈ ఇంటిలో నివసిస్తాయి నగ్నంగా మనసూ, ప్రేమా!

ఆగ్రహించే స్వప్నాలు, చేదు గమ్యాల నదులు
సుత్తి కనే కలల కన్నా కష్టమైన నిర్ణయాలు
ప్రవహిస్తాయి ప్రేమికుల రెండు కలశాలలోకి.

తూనిక మీద వాళ్లిద్దరినీ సమంగా తూచేంత వరకూ,
మనసు, ప్రేమ, రెండు రెక్కలు...
–అలా ఈ పారదర్శకత నిర్మించబడింది.

✧✧✧✧✧

## Lxxxiv From: Cien Sonetos De Amor

One time more, my love, the net of light extinguishes
work, wheels, flames, boredoms and farewells,
and we surrender the swaying wheat to night,
the wheat that noon stole from earth and light.

The moon alone in the midst of its clear page
sustains the pillars of Heaven's Bay,
the room acquires the slowness of gold,
and your hands go here and there preparing night.

O love, O night. O cupola ringed by a river
of impenetrable water in the shadows of Heaven,
that raises and drowns its tempestuous orbs,

until we are only the one dark space
a glass into which fall celestial ashes,
one drop in the flow of a vast slow river

✧✧✧✧✧

# 48. మరొక్కసారి, నా ప్రేమా

మరొక్కసారి, నా ప్రేమా, కాంతివల ఆరిపోతుంది
పని, చక్రాలు, జ్వాలలు, విసుగు, వీడ్కోళ్లు,
మనం ఊగే గోధుమ పొలాల్ని రాత్రికి వదిలేద్దాం.
వెలుగు నుంచి, నేల నుంచీ మధ్యాహ్నం దొంగిలించిన గోధుమలనూ,

తన స్వచ్ఛమైన కాగితం మధ్య చంద్రుడొక్కడు,
స్వర్గపు అఖాతాల స్తంభాలను భరిస్తాడు,
గది తెచ్చుకుంటుంది స్వర్ణపు నెమ్మదితనాన్ని,
రాత్రిని తయారుచేస్తూ చేతులు అటూయిటూ తిరుగుతాయి.

ఓ ప్రేమా, ఓ రాత్రీ, నదితో వలయీకరించబడిన వలయమా!
స్వర్గపు నీడలలో దాట శక్యం కాని జలాల్ని
తుఫాను గోళాల్లో పైకి లేచి మునిగే వాటిని–

అలా మనం, ఒకే చీకటి ప్రదేశమయ్యేంత వరకూ
దివ్యలోకపు బూడిద మన గ్లాసులో పడేంత వరకూ
విశాలమై, నెమ్మదిగా ప్రవహించే నదిలో పడే ఓ నీటిచుక్కలా!

✧✧✧✧✧

## Magellanic Penguin

Neither clown nor child nor black
nor white but verticle
and a questioning innocence
dressed in night and snow:
The mother smiles at the sailor,
the fisherman at the astronaunt,
but the child child does not smile
when he looks at the bird child,
and from the disorderly ocean
the immaculate passenger
emerges in snowy mourning.

I was without doubt the child bird
there in the cold archipelagoes
when it looked at me with its eyes,
with its ancient ocean eyes:
it had neither arms nor wings
but hard little oars
on its sides:
it was as old as the salt;
the age of moving water,
and it looked at me from its age:
since then I know I do not exist;
I am a worm in the sand.

# 49. మగెల్లానిక్ పెంగ్విన్

విదూషకుడు, బాలుడు, తెల్లవాడు, నల్లవాడు కాదు
నిట్టనిలువుగా ప్రశ్నించే అమాయకత్వం,
రాత్రి, మంచు దుస్తులు తొడుక్కున్నది.
తల్లి నావికుడిని చూసి చిరునవ్వు నవ్వుతుంది,
జాలరి వ్యోమగామిని చూసి నవ్వినట్లు,
కాని, బాలుడు నవ్వడు,
పక్షి శిశువును చూసేప్పుడు;
గందరగోళపు సముద్రం లోంచి
మచ్చలేని ప్రయాణీకుడు
మంచు శీతల సంతాపంలో వస్తున్నట్లు.

నాకెటువంటి సంశయమూ లేదు నేను పక్షి శిశువుననడంలో,
అక్కడ శీతల ద్వీప సమూహాలలో,
అది నావేపు తన కళ్లతో చూసినపుడు,
దాని అనాది సముద్రపు కళ్లతో,
దానికి చేతులూ లేవు, రెక్కలూ లేవు.
ఉన్నాయి గట్టి చిన్న తెడ్లు, పక్కలనే,
అది లవణమంత ఉన్నది
కదిలే నీరు దాని వయసు,
అప్పటి నుంచి నాకు తెలుసు, నాకు ఉనికి లేదని,
నేనొక పురుగును ఇసుకలో తిరిగే దానిని!

the reasons for my respect
remained in the sand:
the religious bird
did not need to fly,
did not need to sing,
and through its form was visible
its wild soul bled salt:
as if a vein from the bitter sea
had been broken.

Penguin, static traveler,
deliberate priest of the cold,
I salute your vertical salt
and envy your plumed pride.

✧✧✧✧✧

నా గౌరవానికి తగిన కారణాలు
మిగిలి ఉన్నాయి ఇసుకలో,
మతపు పక్షి
ఎగరాల్సిన అవసరం లేదు.
పాడాల్సిన అవసరం లేదు.
దాని రూపంలోంచి కనిపిస్తుంది,
విచ్చలవిడి ఆత్మ లవణ రుధిరాన్ని స్రవించడం.
చేదు సముద్రపు నాళమేదో
చటుక్కున తెగినట్లు.

ఓ పెంగ్విన్, నిశ్చల ప్రయాణీకుడా,
శీతల ప్రాంతపు ప్రత్యేక పూజారీ,
నీ ఊర్ధ్వ లవణానికి అభివాదం చేస్తాను,
నీ శిఖిపింఛ సహిత గర్వానికి అసూయపడతాను.

✧✧✧✧✧

## Poetry

And it was at that age ... Poetry arrived
in search of me. I don't know, I don't know where
it came from, from winter or a river.
I don't know how or when,
no they were not voices, they were not
words, nor silence,
but from a street I was summoned,
from the branches of night,
abruptly from the others,
among violent fires
or returning alone,
there I was without a face
and it touched me.

I did not know what to say, my mouth
had no way
with names,
my eyes were blind,
and something started in my soul,
fever or forgotten wings,
and I made my own way,
deciphering
that fire,
and I wrote the first faint line,
faint, without substance, pure
nonsense,

# 50. కవిత్వం

అప్పుడు ఆ వయసులో... వచ్చింది కవిత్వం,
నన్ను వెదుక్కుంటూ, నాకు తెలియదు, నాకు తెలియదు
ఎక్కడి నుంచి వచ్చిందో, శీతాకాలం నుంచా, నది నుంచా!
ఎలా, ఎప్పుడు వచ్చిందో నాకు తెలీదు,
కాదు, అవి స్వరాలు కాదు, అవి కాదు
పదాలు, కాదు నిశ్శబ్దం,
కాని ఒక వీధిలోంచి నేను పిలువబడినాను,
రాత్రి శాఖలలోంచి,
ఇతరుల నుంచి చటుక్కున,
హింసాగ్నులలో, లేక
ఒంటరిగా తిరిగివస్తూ
అక్కడ ముఖం లేని నన్ను
అది స్పృశించింది.

నాకేం చెప్పాలో తెలీదు, నా నోరు,
దానికి పేర్ల దారి తెలియదు,
నా కళ్లు గుడ్డివి,
కాని నా ఆత్మలో ఏదో మొదలయ్యింది,
జ్వరమో, మరచిపోయిన రెక్కలో,
నా దారిని నేను నిర్మించుకున్నాను,
అగ్నిని విడమరుస్తూ
వ్రాసాను మొదట కనీ కనిపించని వాక్యాన్ని.
మసకగా, పెద్ద పదార్థమేమీ లేదు,
అర్థం పర్థం లేనిది,

pure wisdom
of someone who knows nothing,
and suddenly I saw
the heavens
unfastened
and open,
planets,
palpitating plantations,
shadow perforated,
riddled
with arrows, fire and flowers,
the winding night, the universe.

And I, infinitesimal being,
drunk with the great starry
void,
likeness, image of
mystery,
felt myself a pure part
of the abyss,
I wheeled with the stars,
my heart broke loose on the wind.

✧✧✧✧✧

ఎవరిదో స్వచ్ఛమైన విజ్ఞానం,
ఏమీ తెలియని వాడిది.

అప్పుడు చటుక్కున చూసాను నేను
దివ్యలోకాలు వదులై,
తలుపులు తెరుచుకున్నట్లు,
గ్రహాలు,
స్పందించే అరణ్యాలు,
రంధ్రాలు పొడవబడిన నీడలు,
పొడిచిన బాణాలు, అగ్నిజ్వాలలు, పూలు,
ముగుస్తున్న రాత్రులు, విశ్వరూపం.

నేను
అనంతాన్ని
గొప్ప నక్షత్ర శూన్యంలోకి
తాగాను.
పోలిక, మార్మికత.
చిత్రం!
ఆ అఖండ అగాధంలో
నేనొక స్వచ్ఛమైన భాగాన్నయ్యాను.
తారలతో కలిసి పయనిస్తూ
నా హృదయం గాలిలోకి ఎగిరింది స్వేచ్ఛగా!

✧✧✧✧✧



## Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S. GENERAL SURGERY
M.Ch. CARDIOTHORACIC SURGERY
Fellow in VASCULAR SURGERY
Post graduate Diplomate in Human Rights
Post graduate Diplomate in Television Production
Cell animation Specialist- Heart Animation Academy
Computer Animation Specialist- Pentafour- Chennai
Web Engineer and Web Designer- Web City- Hyderabad
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

### I. Poetry (Telugu)

1. Alchemy
2. Vaana Mabbula Kanthi Khadgam
3. Tea Kappulo Toofan
4. Tangeti Junnu
5. Karakatakam (Cancer)
6. Oka Sarassu – Aneka Hamsalu (Psychiatry)
7. Marana Saasanam
8. Sri Lalitha Sahasranama Stotram
9. Kuyyo – Morro Satakam
10. Bhairava Satakam

### II. Poetry (English)

11. Shades
12. The Twilight Zone
13. My Poem is My Birth Certificate
14. The Pendulum Clock, The Gramophone, The Typewriter and The Pen
15. The Vigilance Whistle!
16. How to Cook a Delicious Poem
17. Windows and Apples
18. The Guerdon of Poesy
19. The Haste Land
20. Bees Need No Invitation When Flowers Bloom...
21. The Poet that launched a thousand poems
22. Walking with My Moon
23. Reflections

## III. Stories, Novels, Essays… (Telugu

24. Katti Anchupai (Noir Stories)
25. Chupke – Chupke (Woman diseases)
26. Aksharарchana
27. Deepa Nirvana Gandham (Death)
28. Swapna Sastram (Dreams-1)
29. Kalalu-Peeda Kalalu (Dreams-2)
30. Satyanveshanalo (Novel)
31. Sankya Sastram (Numerology)
32. Dr. Jayadev Cartoons (Cartoons)
33. Kathalu – kavitalu
34. Genome (Biotechnology Novel)

## IV Stories, Novels, Essays (English)

35. In Search of Truth (Novel)
36. How to be happy (Philosophy)
37. Bouquet of Telugu Songs and Poems

## V Translations (English to Telugu)

38. Iliad (Homer)
39. Odyssey (Homer)
40. Epic Cycle (Homer)
41. Three Greek Tragedies
42. The Poems of Sappho
43. Aeneid (Virgil)
44. Pilgrim's Progress (John Bunyan)
45. Paradise Lost (John Milton)
46. Paradise Regained (John Milton)
47. Divine Comedy (Dante)
48. Faust (Goethe)
49. World Famous Stories
50. Namdeo Dhasal Poetry
51. William Blake Poetry
52. Emily Dickinson Poetry – Part I
53. Emily Dickinson Poetry – Part II
54. Emily Dickinson Poetry – Part III
55. Emily Dickinson Poetry – Part IV
56. Emily Dickinson Poetry – Part V
57. Russian Poetry
58. Jalapatam (Eighteen English Poets)

59. Dabbu Manishi (Money Poetry)
60. Santi Yuddham (War-Peace)
61. Christu Adbhuta Geethalu
62. The Path of Christ
63. Silappadikaram
64. Manimekhala
65. Sangam Poetry
66. Conference of Birds (Attar)
67. Masnavi - Part 1
68. Masnavi - Part 2
69. Masnavi - Part 3
70. Masnavi - Part 4
71. Masnavi - Part 5
72. Masnavi - Part 6
73. Madhusala (Edward Fitzgerald)
74. Sougandhika (Master Poems in English-1)
75. Toorpu Padamara (Master Poems in English-2)
76. Prema Kurisina Velalo… (Master Poems in English-3)
77. Vallu Mugguru (Master Poems in English-4)
78. Alanati Kothagali (Master Poems in English-5)
79. Manchu Toofan (Master Poems in English-6)
80. Endaa – Vaana (Master Poems in English-7)
81. Pillanagrovi Pipupu (Master Poems in English-8)
82. Naalugu Dikkulu (Master Poems in English-9)
83. Allanta Doorana Aa Paata Vinavacche (Master Poems in English-10)
84. Divya Vastrala Kosam (Master Poems in English-11)
85. Oka Madhusala (Master Poems in English-12)
86. The Axion Esti (Odysseus Elytis)
87. Love & Death (Frederico Garcio Lorca)
88. Ten Thousand Lines (Edwin Cordevilla)
89. Century of Love (Roula Pollard)
90. Pablo Neruda Poetry
91. Mexican Poetry
92. Inanna (Queen of Heaven and Earth)
93. Sataroopa (A.K. Khanna)
94. Aamani (Master Poems in English-13)
95. Kotha Deepalu (Master Poems in English-14)

## VI Translations (From Telugu, Hindi to English)

96. Bhagavatam (Potana)
97. Soundarya Lahari (Sankaracharya)

98. Modern Bhagavadgita
99. Samparayam (Suprasanna)
100. The Tree of Fire (Anumandla Bhoomaiah)
101. The Poems of Kuppam (Seeta Ram)
102. We Need a Language (T.W. Sudhakar)
103. The Broken Grammer (T.W. Sudhakar)
104. The Voice of Telangana (Madiraju Ranga Rao)
105. Fire and Ice (Rama Chandramouli)
106. The Tears of Bliss
107. This is no Streaking (Stories – K.K. Menon)
108. The Pool of Blood (Novel – Ampasayya Naveen)
109. Madhusala (Harivamsa Roy Bacchan)

## New ones- to be released

110. Journey to Manasa Sarovar (English poetry)
111. Inanna (The queen of Earth and Heavens)
112. Smooth Hands- Sosonjan A. Khan- (Bilingual)
113. Dancing Winds- Maria Miraglia (Bilingual)
114. Moments- Alicja Kubreska (Bilingual)
115. Tayouan Pai Pai- Yaw-Chin Fang(Bilingual)
116. The World of Extinct Lamps- Izabela Zubko (Tri lingual)
117. Pearls of Wisdom- Pramila Khadun- (Bilingual)
118. The Wind my lover- Ade C. Manila-(Bilingual)
119. The Mystic Mariner- Madan Gandhi (Bilingual)
120. The Casket of Vermilion (English Poetry)
121. The Collected poems of Dr. LSR Prasad and many more...

ప్రపంచ సాహిత్యం-45



# PABLO NERUDA POEMS

# పాబ్లో నెరుడా కవిత్వం

పదేళ్ల వయసులో కవిత్వం వ్రాసిన నెరుడా-
సర్రియలిజం, చరిత్ర సంఘటనలు, రాజకీయ ప్రణాళికలు,
జీవిత చరిత్ర, ఉద్వేగభరితమైన ప్రేమ కవితలు వ్రాసినాడు.
ఆకుపచ్చటి సిరాతో తన రచనలు చేసిన 'నెరుడా' -
కోరికకు, ఆశకు చిహ్నంగా దానిని భావించినాడు.

1971లో నోబెల్ బహుమతిని అందుకున్న 'పాబ్లో నెరుడా'ని
కొలంబియన్ రచయిత Gabriel Garcia Marquez
"The greatest poet of the 20th Century in any language"గా
అభివర్ణించినాడు.

చిలీ అంతర్యుద్ధ కాలంలో August Pinochet ఆజ్ఞలతో
ఓ డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్‌తో సెప్టెంబర్ 23, 1973 నాడు
తన స్వగృహంలో కన్నుమూసిన 'పాబ్లో నెరుడా' అంత్యక్రియలలో
వేలాదిమంది చిలియన్లు ప్రభుత్వ నిర్బంధాల్ని,
కర్ఫ్యూ ఆజ్ఞలను ధిక్కరించి పాల్గొన్నారు.

అంతటి మహాకవి రచించిన కవితలతో వెలువడుతున్న
ఈ పుస్తకాన్ని తెలుగు పాఠకలోకం
సమాదరిస్తుందని 'సృజనలోకం' విశ్వసిస్తున్నది.


**Dr. Lanka Siva Rama Prasad**

డాక్టర్ లంకా శివరామప్రసాద్